www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 04 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 247 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## బీఆర్ఎస్‌కు పట్టినగతే కాంగ్రెస్‌కు పడుతుంది

- ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక కేంద్ర బడ్జెట్‌పై విమర్శలు
- నేడు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్‌పై తీర్మానం పెట్టాలి: ఎమ్మెల్యే పాయల శంకర్

2 లో..

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

- ఎస్సీవర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై చర్చ
- ఉదయం కేబినేట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం
- అసెంబ్లీకి కెసిఆర్ రావాలన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,ఫిబ్రవరి 3(వెలుతురు):** ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య 2 లో..

## కృత్రిమ మేథలో రాణించేలా ఎఐ వర్సిటీ

- ఎఐ అంటే హైదరాబాద్ స్ఫురించేలా చేస్తాం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




**హైదరాబాద్,ఫిబ్రవరి 3(వెలుతురు):** తెలంగాణ యువతను 'కృత్రిమ మేధ'లో నిపుణులుగా తీర్దిదిద్దాలనే సంకల్పంతో ఏఐ సిటీలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఐటీ, 2 లో..





## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

- హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం

2 లో..

## డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ



**హైదరాబాద్,ఫిబ్రవరి 3(వెలుతురు):** డిప్యూటీ సిఎం, ఆర్ధికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, 2 లో..



## బిసి కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

- తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిల సంఖ్య
- బిసి గణన నివేదికపై అనుమానాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై బిల్లు
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్

2 లో..

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి



- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
- సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
- పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు
- కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం





**హైదరాబాద్,ఫిబ్రవరి3(వెలుతురు):** బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. 2 లో..

## నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 తొలి సెషన్
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు మలివిడత
- భారీగా ఏర్పాట్లు చేసిన ఇంటర్ బోర్డు



2 లో..

# ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్

- ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా మారుతోంది
- ఏఐ సాంకేతికతలో ముందు వరుసలో ఇండియా
- వికసిత భాతర్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్
- మీడియాతో సిఎం చంద్రబాబు వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(వెలుతురు):** ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్ మారబోతోందని ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా భారత్ మారనుందని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికతలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. బీజేపీ, ఎన్డీఏకు ఎందుకు ఓట్లు వేయాలో చెప్పడానికి ఢిల్లీ వచ్చానని అన్నారు. ఢిల్లీ చూసినప్పుడు అందరిలో ఒక అభిప్రాయం వస్తుందని.. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం, రాజకీయం కాలుష్యం ఆరోగ్యానికి హానీకరమన్నారు. ఢిల్లీలో కలుషితమైన నీరు ఉందని.. యమున కలుషితం అయిపోయింద న్నారు. వికసిత భారత్ రియాలిటీ అని చెప్పుకొచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మారుమోగుతోందని తెలిపారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించబోతోందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు 2 లో..

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

- దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది
- మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్
- నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
- అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో రాహుల్
- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(వెలుతురు):** తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 2 లో..



(మొదటి పేజీ తరువాయి..)

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3:**

అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు,

## బీఆర్ఎస్‌కు పట్టిగతే కాంగ్రెస్‌కు పడుతుంది

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**

ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుంటంతో ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మరల్చేందుకు ఆపార్టీ నేతలు కొత్త నాటకాలకు తెర లేపారని బీజేపీ ఎల్పీ డిప్యూటీ నేత పాయల శంకర్ ఆరోపించారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు పట్టిన గతే త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసే కాంగ్రెస్ నేతలు మొదట తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల గురించి మాట్లాడాలని సూచించారు. కులగణన సర్వేలో బీసీల జనాభాను తగ్గించి చూపించారని విమర్శించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసి దేశ ప్రజలంతా సంతోషపడుతున్నారని, గత 75 ఏళ్లలో ఎప్పుడూ ఇలాంటి బడ్జెట్ రాలేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్? నాయకులకు కేంద్ర బడ్జెట్?పై కనీస అవగాహన లేదని, ఏవిధంగా ప్రవేశ పెడుతారో కూడా తెలియక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్?ప్రవేశ పెట్టినప్పుడు జిల్లాలకు, మండలాల వారీగా ఎందుకు ప్రవేశపెట్టరని నిలదీశారు. కేంద్ర బడ్జెట్?జాతీయ స్థాయి అంశాలను పరిగణలోకి తీసుకొని సభలో ప్రవేశ పెడుతుందనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్ పై తీర్మానం పెడితే పూర్తిగా వివరిస్తామని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్? ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు వదిలిపెట్టే ప్రసక్తిలేదని హెచ్చరించారు.

## కృత్రిమ మేథలో రాణించేలా ఎఐ వర్సిటీ

పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏఐ సిటీని నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఏఐ అంటే తెలంగాణ.. హైదరాబాద్ గుర్తుకు వచ్చేలా దాన్ని తీర్చి దిద్దుతామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణలో సంబంధిత పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తామన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలు అందిస్తోన్న డిపాజిటరీ ట్రస్ట్, క్లియరింగ్ కార్పొరేషన్(డీటీసీసీ) నూతన కార్యాలయాన్ని శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డీటీసీసీ.. భారత్‌లో తన రెండో కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించినందుకు శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ సుమారు 500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో 2వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని చెప్పారు. వీటిలో అధిక శాతం తెలంగాణ యువతకు ఇవ్వాలని కోరగా అందుకు యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీధర్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'యువత వినూత్నంగా ఆలోచించాలి. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి. ఆ దిశగా కృషి చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. హైదరాబాద్ అనగానే అందరికీ కేవలం సాఫ్ట్‌వేర్ కంపెనీలే గుర్తుకొస్తాయి. కానీ.. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన కంపెనీలున్నాయి. 100 నుంచి 120 కంపెనీలు హైదరాబాద్ నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సేవలందిస్తున్నాయి. అన్ని రకాల పరిశ్రమలను స్థాపించేందుకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉంది. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యమున్న మానవ వనరులను మేం అందిస్తాం. నిశ్చింతగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టొచ్చు' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ

సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

## నేటినుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్

**హైదరాబాద్,ఫిబ్రవరి3( వెలుతురు):**



రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి ఇంటర్మీడియేట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 22 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం మొదటి సారి సీసీ కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలోని కమాండ్ కంటోల్ కేంద్రానికి అనుసంధానం చేశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించనున్నారు. ఉాష్ట్రంలో ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయకుండానే ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా థియరీపైనే దృష్టి సారించి, ప్రాక్టికల్స్‌ను విస్మరించారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని కాలేజీల్లో అవసరమైనా సామాగ్రి లేకపోవడం, మరికొన్నింటిలో నేర్పించే సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రాక్టికల్స్‌లో ఫుల్ మార్కులు వేయించొచ్చులే అన్న ధీమా ప్రైవేట్ కళాశాలలు నామమాత్రంగానే ప్రయోగాలు నిర్వహించి, తమ విద్యార్థులకు ఫుల్ మార్కులు వేసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో తొలిసారి రాష్ట్రంలో సిసి కెమెరాల నిఘాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షల్లో పూర్తి మార్కులు వస్తాయా..? లేదా..? అనేది చూడాలి. ఇంటర్ సైన్స్ గ్రూప్‌లకు చెందిన విద్యార్థుల ప్రాక్టికల్ మార్కులు కీలకం. ఇంటర్ ప్రాక్టికల్స్‌లో ఎంపిసి వారికి 60 మార్కులు, బైపిసి వారికి 120 మార్కులు ఉన్నాయి. అయితే విద్యార్థులు వందకు వంద మార్కులు వస్తే తప్ప సంతృప్తి చెందడం లేదు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వందకు వంద మార్కులు రావడంలో ప్రాక్టికల్ మార్కులు కీలకంగా మారనున్నాయి.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**(మొదటి పేజీ తరువాయి..)**

కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చుడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్ధేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

# బిసి కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

**కరీంనగర్,ఫిబ్రవ వెలుతురు):**

బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి 15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు. కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లీంలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు. 2014లో నాటి సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 1.03 కోట్ల ఇండ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని వెల్లడించారు. అప్పుడు నాలుగేండ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇండ్లు, పెరిగాయి. 2014-2024 వరకు పదేండ్లలో ఎన్ని ఇండ్లు, ఎంత జనాభా పెరిగి ఉండాలన్నారు. ఎన్ని కుటుంబాలు పెరగాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని, రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు అని చెబుతున్నదని తెలిపారు. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇండ్లు పెరిగితే.. 2014 నుంచి పదేండ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుందని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరమని చెప్పారు. ఇది ఎంతవరకు సబబని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలన్నారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్ణాటకలో చేసిందని విమర్శించారు. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని చెప్పారు. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువ అని తేలిందని, ఇప్పుడు చాలా ఎక్కువగా కనిపిస్తున్నదని వెల్లడించారు. దీని వెనుకున్న మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా అని ప్రశ్నించారు. సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారని, ఆ సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఉద్యమాల వల్ల బీసీ జనాభా వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేసిందన్నారు. దీన్ని ప్రజాస్వామిక వాదులంతా స్వాగతించాలని చెప్పారు.

తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారానే కులగణన జరగాలని కోరినా ప్రభుత్వం ఎ÷-లానింగ్ శాఖ చేత సర్వే చేయించిందని విమర్శించారు. సర్వే సరిగ్గా జరలేదని ప్రతి ఒక్కరి మనసుల్లో ఉందని చెప్పారు. తమ ఇండ్లకు సర్వే కోసం రాలేదని ప్రతీ గ్రామంలో చాలా మంది అంటున్నారని వెల్లడించారు. సర్వే సరిగ్గా జరగకపోతే డేటా వాస్తవమైనదా కాదా అన్న అనుమానాలు కలుగుతున్నాయని వెల్లడించారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని డిమాండ్ చేశారు. 3.5 కోట్ల సర్వే పత్రాలను ప్రజల స్క్రూటినికీ అందుబాటులోకి పెట్టాలని, స్క్రూటినీకి 15 రోజుల సమయం ఇవ్వాలన్నారు. అసెంబ్లీలో దీనిపై కేవలం స్వల్పకాలిక చర్చ పెడుతామని ప్రభుత్వం చెప్పడం బాధాకరమని చెప్పారు. బీసీలంటే అంత చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. చిన్న చర్చ పెట్టి ఏం లాభం చేస్తారని నిలదీశారు. బీసీ అంశాలు, ఎస్సీ వర్గీకరణ అంశంలో రాజకీయాలు తగదన్నారు.

# ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్

అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు వ్యాపారవేత్తలుగా రాణిస్తున్నారని తెలిపారు. పవర్, ఇన్సూరెన్స్, మైనింగ్ సహా పలు రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని. పలు రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఏపీలోనే తొలిసారి విద్యుత్ రంగం సంస్కరణలు తీసువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తుందని.. అన్నదాత, యువత, మహిళలు ఈ బడ్జెట్ ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఇప్పటికే దేశ జనాభా లో 50శాతం కంటే ఎక్కువ ఆధారపడి ఉన్నారన్నారు. దీనిపై ఫోకస్ పెంచడం ద్వారా భారత్ ఫుడ్ సప్లయ్ చైన్‌లో గ్లోబల్ లీడర్ అవుతుందన్నారు. ఈరోజుల్లో వర్క్ ఫ్రమ్ హోం సాధారణం అయిపోయిందని.. ఇంట్లో కూర్చుని మరోవైపు వ్యవసాయం పర్యవేక్షించుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ బ్జడెట్ ద్వారా మరింత ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చారని.. సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు లేకుండా స్వయం సమృద్ధి కుటుంబ స్థాయిలో సాధ్యపడుతుందన్నారు. 'చాలా కాలం క్రితం ఒక మాట చెప్పా.. కమ్యూనిజం అయిపోయింది.. ఇప్పుడు టూరిజం మాత్రమే మిగిలి ఉంది అని. ఇప్పుడు అదే జరిగింది. చైనాలో కూడా అనుసరిస్తున్న విధానం కమ్యూనిజం కాదు. సరైన నాయకత్వంలో సరైన దిశలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌లో రెండూ ఫెయల్యూర్ మోడల్స్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో డ్రైనేజీ వాటర్, డ్రింకింగ్ వాటర్ కలిసిపోతున్నాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించాలని అనుకున్నారని.. కానీ ఢిల్లీలో ఆ పథకాన్ని అమలు చేయలేదని.. అలా చేస్తే క్రెడిట్ మోడీకే వెళ్తుందని చేయలేదని అన్నారు. స్వచ్ఛ భారత్ కూడా అమలు చేయలేదని.. ఢిల్లీలో ఎక్కడ చూసినా దుర్గంధమే... చెత్తాచెదారమే అని విమర్శించారు. ఢిల్లీలో కొత్త మౌలిక వసతులు ఏవైనా కల్పించారా? ఎప్పుడో కట్టినవే తప్ప కొత్త ప్రాజెక్ట్స్ ఏమీ లేవన్నారు. ఎవరైనా ఢిల్లీకి ఉపాధి అవకాశాల కోసం వస్తారని... కానీ ఇప్పుడు అందరూ ఢిల్లీ విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దావోస్‌లో అందరూ ఇండియా గురించి మాట్లాడుతున్నారన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్టానికి ఆక్సిజన్ ఇచ్చారని.. రాష్ట్ర అభివృద్ధికి ఇంకా కష్టపడాలని అన్నారు. గత పాలనతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని వ్యాఖ్యలు చేశారు. బ్జడెట్‌లో రాష్టానికి కొంత ప్రయారిటి ఇచ్చారన్నారు. బ్జడెట్‌లో ఏం ఇచ్చారని కొందరు అంటున్నారని.... మన పేరు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 16 వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చర్చిస్తానని.. లోటు బ్జడెట్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని షహదారా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న చంద్రబాబు... షహదారా ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ఈరోజు ఏపీకి రానున్నారు సీఎం. నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు ఢిల్లీ నుంచి ఏపీ సచివాలయానికి చంద్రబాబు రానున్నారు. ఆర్టీజీతో పాటు ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల అమలుపై ఫీడ్ బ్యాక్‌పై సమీక్ష చేయనున్నారు.

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించ లేదన్నారు. ఉత్పత్తి రంగంలో చైనా మనకంటే పదేళ్లు ముందుందని, భారత్ పూర్తిగా వెనకబడి పోయిందంటూ పేర్కొన్నారు. తయారీరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గోల్‌మాల్ జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశారు రాహుల్‌గాంధీ. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎన్నికలకు ముందు ఐదు నెలల్లో 70 లక్షల ఓటర్లను చేర్చారని, దీనిపై ఈసీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఐదు నెలల్లో కొత్తగా 70 లక్షల ఓటర్లు చేర్చారని.. షిర్డీలో ఒకే భవనంలో 7000 ఓటర్లను చూపించారంటూ రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు పెరిగారని.. ఈసీ ఓటర్ల డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఇకపోతే ప్రధాని నరేంద్రమోడీకి, అమెరికా ప్రెసిడెంట్‌గా డొనాల్డ్ ట్రంప్ స్వీకారోత్సవానికి ఆహ్వానంపై ఆయన ఆరోపణలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారింది. రాహుల్ వ్యాఖ్యల్ని అధికార పక్షం తీవ్రంగా ఖండించింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలోని బిజెపి ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. దేశ విదేశాంగ విధానానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రకటనలు చేయవద్దని అన్నారు.డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆహ్వానం పొందడానికి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ని అమెరికాకు పంపాల్సిన అసవరం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎగతాళి చేస్తూ, ఆర్థిక విధానాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. 'మేము అమెరికాతో మాట్లాడినప్పుడు, మా ప్రధానమంత్రి ఆహ్వానం కోసం విదేశాంగ మంత్రిని మూడు-నాలుగు సార్లు పంపము ఎందుకంటే మాకు పొడక్షన్ సిస్టమ్ ఉండి, మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాలపై పని చేస్తుంటే, అమెరికా అధ్యక్షుడు ఇక్కడికి వచ్చి ప్రధానమంత్రిని ఆహ్వానిస్తారు' అని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు.దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 'ప్రతిపక్ష నాయకుడు అంత తీవ్రమైన, ఆధారాలు లేని ప్రకటనలు చేయవద్దు. ఇది రెండు దేశాల సంబంధాలకు సంబంధించిన విషయం. ఆయన దగ్గర ఆధారాలు ఉంటే, విదేశాంగ మంత్రి ఏ ప్రయోజనాల కోసం అమెరికా వెళ్లారో చెప్పాలని సవాల్ చేశారు. రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తుతూ.. లడఖ్‌లో చైనా సైన్యం చొరబాటు గురించి ప్రధాని చేసిన వాదనలకి విరుద్ధంగా భారత సైన్యం వాదలు ఉన్నాయనడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు మాట్లాడే మాటలకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం: మంత్రి సీతక్క



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3:** తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై నివేదిక ను మినిస్ట్రీ ఆఫ్ విమెన్ చైల్డ్ డెవెలప్మెంట్ , గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సమర్పించినట్లుగా రాష్ట్ర ఉమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు,చిన్నారుల పోషణకు అంగన్వాడీ బిఐసీడీఎస్ కేంద్రాల్లో మరింత పోషకాలతో కూడిన బలసంపన్నమైన ఆహారం అందించేందుకు కేంద్ర సహకారం అవసరమని వివరించినట్లుగా మంత్రి సీతక్క పేర్కొన్నారు, అంగన్వాడీల అభివృద్ధికి మరిన్ని నిధుల మంజూరు అవసరమని పీఎంఓ ఇండియా కు తెలిపినట్లుగా మంత్రి సీతక్క తెలిపారు.

# పుట్‌పాత్‌పై జారిపడ్డమేయర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):**

హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ప్రమాదం తప్పింది. పుట్ పాత్ పై నడుస్తుండగా ఒక్కసారిగా కాలు బెనికి కిందపడిపోయారు. వెంటనే పక్కన ఉన్న వాళ్లు ఆమెను పైకి లేపారు. స్వల్ప గాయమైనట్లు మేయర్ వ్యక్తిగత సిబ్బంది తెలిపారు.అసలేం జరిగిందంటే.. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని పలు సుందరీకరణ పనులు ప్రారంభోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ హెర్బల్ లో చిల్డ్రన్ ప్లే పార్క్ ప్రారంభించారు. పంజాగుట్ట ఓవర్ సుందరీకరణ పనులు, నాగార్జున సర్కిల్, సోమాజిగూడ జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభించారు. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ దగ్గర బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభోత్సవానికి వెళ్తూ నడుస్తుండగా ఒక్కసారిగా కింద పడిపోయారు.

# సృజనాత్మకతను వెలికితీసే ట్రైలర్ మేకింగ్ పోటీ




**వెలుతురు 03 ఫిబ్రవరి 2025 పీఐబి ఢిల్లీ:** ఢిల్లీలోని గురు తేగ్ బహదూర్ నాలుగో శతాబ్ద ఇంజినీరింగ్ కళాశాలలో (జీటీబీ4సీఈసీ) గత వారం నిర్వహించిన "ట్రైలర్ మేకింగ్ పోటీ" సృజనాత్మకతకు వేదికగా నిలిచింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీ ఫైనల్‌కు దారి చూపే ముఖ్యమైన అంకంగా ఇది నిలిచింది. ఈ పోటీని భారత వాణిజ్య మరియు పరిశ్రమల సమాఖ్య (ఎఫ్ఐసీసీఐ) మరియు రిస్కిల్ నిర్వహించగా, సమాచార & ప్రసార మంత్రిత్వ శాఖ మద్దతునిచ్చింది. నెట్‌ఫ్లిక్స్ ఈ పోటీలో సృజనాత్మక భాగస్వామిగా ఉండగా, జీటీబీ4సీఈసీ విద్యా భాగస్వామిగా వ్యవహరించింది.

**సృజనాత్మకతకు వేదిక**

నెట్‌ఫ్లిక్స్ సృజనాత్మక సమానత్వ నిధి మద్దతుతో తరంగాలు 2025 కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడుతున్న "ట్రైలర్ మేకింగ్ పోటీ" యువ సినీ ప్రియులకు వీడియో సంకలనము, కథా నిర్మాణము, ట్రైలర్ తయారీ వంటి రంగాల్లో నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పోటీ ద్వారా విద్యార్థులకు నెట్‌ఫ్లిక్స్ కంటెంట్ గ్రంథాలయం ఆధారంగా ట్రైలర్లను రూపొందించే అరుదైన అవకాశం లభిస్తోంది. ఈ కార్యక్రమంలో మూడు నెలల శిక్షణా శిబిరం నిర్వహించబడుతుందని, ఇందులో పాల్గొనేవారు ట్రైలర్ మేకింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

**బహుమతులు & గుర్తింపు**

పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికేట్
అగ్ర 50 మందికి ప్రతిభా ప్రమాణపత్రం తోపాటు ఎఫ్ఐసీసీఐ & నెట్‌ఫ్లిక్స్ నుండి ప్రత్యేక గుర్తింపు

**అగ్ర 20 విజేతలకు ట్రోఫీలు, ప్రత్యేక మర్చండైజ్**

వీరు వేవ్స్ 2025 కార్యక్రమంలో పాల్గొని పరిశ్రమ నిపుణులతో ముమ్మర చర్చలు చేసే అవకాశంది. ఈ పోటీ యువ సృజనకారులకు సృజనాత్మక అనుభూతిని అందించడంతో పాటు, వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే అవకాశాన్ని కల్పిస్తోంది.

# ప్రభుత్వ సర్వే పై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3:** కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన నివేదికపై బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు,తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడకగా ఉందని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ ప్రజను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, కుల గణన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు అలాగే రిజర్వేషన్లు అమలలో అన్యాయం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు, ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు , తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్,మన్నె క్రిశాంక్ తదితరులు పాల్గొన్నారు,



# సంపాదకీయం..

## యమునా కాలుష్యం నివారణపై కానరాని చిత్తశుద్ధి !

ఢిల్లీ ఎన్నికల పుణ్యమా అని..యమునా కాలుష్యంపై మరోమారు పతాక శీర్షికలో వార్తలు చెలరేగాయి. ఈ విషయంలో ఇంతకాలం అటు ఢిల్లీ ప్రభుత్వం కానీ, ఇటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కానీ పట్టించుకోవడం లేదు. గంగా కాలుష్యం గురించి పదేళ్లుగా వల్లెవేస్తున్న మోడీ దానిని పునరుజ్జీవింపచేసే ప్రయత్నాలు పెద్దగా చేయడం లేదు. యమునా కాలుష్యానికి కారణం ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం తప్ప మరోటి కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ధి పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజ్రీవాల్పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజ్రీవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్ను కేజ్రీవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజ్రీవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజ్రీవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్యకాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ధి చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.

# జయహో తెలంగాణ విశ్వవిద్యాలయాలు..

- అలుపెరుగని పోరాటాలకు ఆయుధం ఇచ్చింది ఉస్మానియా.
- అక్షరాలని ఆయుదంగా చేయించి ఉద్యమాన్ని చేయించింది ఉస్మానియా.
- ఎందరో మేధావులని తీర్చిదిద్దింది ఉస్మానియా.
- కొట్లాడి తెచ్చుకున్నది తెలంగాణ ఉస్మానియా.
- విద్యార్థుల కలను సాకారం చేయడానికి ముందు నడిచింది ఉస్మానియా విశ్వవిద్యాలయం
- ఉస్మానియా విశ్వవిద్యాలయం అంటే తెలంగాణలో తెలవని విద్యార్థి ఉండదు
- ఎందరోకో అక్షరాలను ఆయుధాలుగా చేసింది
- అక్షరాలను మేధావుగా తీర్చిదిద్ది
- కాకతీయ అంటేనే తిరుగుబాటు తిరుగుబాటుకు తిలకం దిద్దిన కాకతీయ విశ్వవిద్యాలయం.
- నాడు మొదటి తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టిన విశ్వవిద్యాలయం మా కాకతీయ విశ్వవిద్యాలయం
- ఎందరో మంది ప్రొఫెసర్లను ప్రొఫెసర్ జయశంకర్ సార్ మేధావులు కలిగిన కాకతీయ విశ్వవిద్యాలయం




అక్షరమే ఆయుధం అంటూ ఎందరినో ప్రొఫెసర్ అని రాజకీయ విశ్వేశ్వరుని రాజకీయ నాయకులను సీఎంలను అందించిన ఘన చరిత్ర ఉస్మానియా కానీ నేటి పాలకులు గత పాలకులు ఉస్మానియా పట్టించుకోకపోవడం ఉస్మానియాల చదువుతున్న విద్యార్థులకు కనీస వసతులు కల్పించకపోవడం రాజకీయ స్వార్థాల కోసం ఉస్మానియాను వాడుకోవడం తెలంగాణ ఉద్యమ నాటి కాలాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం లేకుంటే తెలంగాణ వచ్చేదా కానీ పాలకులు మాత్రం దాన్ని అర్థం చేసుకోక ఉస్మానియాకు నిధులు కేటాయించక ఉస్మానియా తల్లాడిల్లిపోతుంది పొద్దుగాల లేవగానే చల్ల లీలతో స్నానం చేస్తూ చాలీచాలని తిండి తినుకుంటూ లైబ్రరీ చుట్టూ తిరుక్కుంటూ చదువుకునే విద్యార్థుల బాధలు ప్రభుత్వాలకు పట్టవు కానీ రాజకీయ స్వార్థాల కోసం మాత్రం మా ఉస్మానియా కావాలి కానీ చరిత్రను మారుస్తున్నారు జార్జి రెడ్డి లాంటి మేధావులను తీర్చిదిద్దిన ఉస్మానియాకు నిధులు ఇచ్చే రాజకీయ నాయకులు లేరు పాలకులు రారు వాళ్ళ సార్థాల కోసం మాత్రమే మా ఉస్మానియా కావాలి ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు కనీస వసతులు ఎందుకు కల్పించారు ఒక అక్షరాన్ని ఆయుధంగా మార్చిన ఎందరో మేధావులు ఉన్నారు కానీ వాళ్లకు కనీస వసతులు లేవు ఉండడానికి హాస్టల్ సరిగా ఉండదు చదువుకున్నామంటే లైబ్రరీలో బుక్కులు ఉండవు చదువు చెప్పే ప్రొఫెసర్లు ఉండరు సరైన టైమ్ కు భోజనము ఉండదు కానీ రాజకీయాలు చేయడానికి మాత్రం మీరు మా ఉస్మానియాకు వస్తారు ఏ ఒక్కరోజైనా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల బాధలు తెలుసుకున్న రాజకీయ నాయకుడు ఉన్నాడా కానీ అవన్నీ ప్రభుత్వానికి ప్రభుత్వంలో పని చేసే నాయకులకు అధికారులకు పట్టదు కానీ అధికారులే ఉస్మానియా చదువుకున్న విద్యార్థులని మర్చిపోతున్నారు ఇకనైనా ఆలోచన చేయండి మన ఉస్మానియని మనం కాపాడుకుందాం కుల రాజకీయాల కోసం కాదు మత రాజకీయాలకు కోసం కాదు విద్యావ్యవస్థ కోసం మాట్లాడండి ఉస్మానియా యూనివర్సిటీ లాంటి తెలంగాణలో అన్ని యూనివర్సిటీలను కాపాడుకుందాం కాకతీయ యూనివర్సిటీ లాంటిది కనీస వసతులు లేక ప్రొఫెసర్ లేక తల్లా వెళ్లిపోతుంది 3,000 మంది విద్యార్థులకు ఒకే మిస్ అది కామన్ కానీ వసతులు మాత్రం కల్పించారు ఇంత మంది విద్యార్థులు ఒక మెస్ లో ఎలా తింటారు కానీ ఏ ఒక్కరు మాత్రం ప్రశ్నించారు ప్రశ్నిస్తే కేసులు అయితే కానీ రాజకీయాలు మాత్రం కావాలి. రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఉస్మానియా యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ ఇలాంటి ఉన్నాయా చదువు చెప్పే ప్రొఫెసర్లు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎందుకు వస్తుంది విద్యార్థుల భవిష్యత్తు కోసం వాళ్ళ ఆలోచించే ఆలోచన వాళ్లకు ఎందుకు పుడుతుంది మీరు కనీస వసతులు కల్పించినప్పుడు దేశాన్ని గీలే శక్తి తెలంగాణలో ప్రతి ఒక్క విద్యార్థికి ఉంది దేశ భవిష్యత్తును కాపాడే విద్యార్థుల తెలంగాణ యువతల గొప్పది యంగ్ తెలంగాణ అంటారు కానీ విద్యార్థులకు పాఠశాలలకు యూనివర్సిటీలకు ఎలాంటి వసతులు కల్పించక యంగ్ తెలంగాణను ముసలి తెలంగాణ గా చేస్తున్నారు ఇకనైనా మానుకోండి రాజకీయాలు పక్కకు పెట్టండి యూనివర్సిటీలను కాపాడండి పొద్దుగాల లేవగానే విద్యార్థులు పరుగు పరుగున తీసుకుంటూ వెళ్లే లైబ్రరీని మార్చండి ప్రొఫెసర్ల సంఖ్యలను పెంచండి కనీస వసతులు కల్పించండి చదువుకొని గొప్పవాళ్ళు అయితే తెలంగాణ రాష్ట్రానికి ఎంత గర్వమో ఒకసారి ఆలోచించండి కానీ ఆలోచనను మరిచి ఊర్లలో ముచ్చట్లు వినుకుంటూ కాలయాపన చేస్తున్న విద్యార్థులారా మారండి మీరు కూడా యూనివర్సిటీలకు రండి ప్రభుత్వ మీకు అండగా ఉంటుంది ప్రభుత్వంలో ఉన్న అధికారులు అందరూ యూనివర్సిటీల కాపాడడానికి కోసం వాళ్ళ శక్తుల ప్రభుత్వానికి వినతులు అందిస్తారు ప్రభుత్వం ఇకనైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం మీరు పని చేస్తారని మనస్పూర్తిగా కోరుకుంటూ ..



మీ..
అంబటి తిరుపతి
కాకతీయ విశ్వవిద్యాలయం.
9949055604

# మంచినీటి పేరుతో కాలుష్యనీటి సరఫరా

- పాడైన పైపులు..కలుషిత నీటితో జనం అవస్థలు
- అనేక రాష్ట్రాల్లో కలుషిత నీటినే సేవిస్తున్న ప్రజలు
- శాశ్వత చర్యలకు పూనుకోని రాష్ట్ర ప్రభుత్వాలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి3( వెలుతురు):

దేశం మొత్తం మీద పైపుల ద్వారా వచ్చే నీళ్లు ఎందుకు తాగడానికి పనికి రావడం లేదు. కాఉలుష్యం వల్ల అడపాదడపా అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నారు. మంచినీటి కాలుష్యం వల్ల ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నాయి. అయినా తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత చర్యలకు కేంద్ర, రాష్ట్రాలు ఉపక్రమించడం లేదు. ఇది అన్ని రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్య. ఎన్ఎస్ఎస్ఓ డేటా ప్రకారం దేశంలో దాదాపు 95 శాతం కుటుంబాలు తాగునీటి సరఫరాకు అనుసంధానంగా ఉంటున్నాయి. పైపుల నీళ్లు, గొట్టపుబావులు, రక్షితబావులు, ప్యాకేజీ నీళ్లు, ఈ విధంగా అందుతున్నాయి. అయితే ఈ విధంగా సరఫరా అవుతున్న నీళ్లన్నీ సురక్షితం అని ఎవరూ నమ్మకంగా చెప్పలేకపోతున్నారు. ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ సైతం సురక్షితంకాదని పరిశోధనలుచెబుతున్నాయి. ప్రపంచస్థాయి నీటి నాణ్యత సూచికలో మొత్తం 122 దేశాల్లో భారత్ 120వ స్థానంలో ఉందని నీతిఆయోగ్ 2018 లో వెలువరించిన తన 'కాంపోజిట్ వాటర్ మేనేజిమెంట్ ఇండెక్స్' లో వెల్లడించింది. దాదాపు 70శాతం నీళ్లు కాలుష్యపూరితంగా ప్రకటించింది. ప్రతి రోజూ నదులు, ఇతర నీటి వనరుల్లో 40 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు కలుస్తున్నాయని అంచనా. చాలా స్వల్పస్థాయిలోనే నీటి ప్రక్షాళన జరుగుతోంది. ఆ నీరు కూడా పైపుల ద్వారా ప్రవహించి చివరకు కలుషితమవుతున్నాయి. దీనికి కారణం పాతపైపులు, మురికినీరు పారే సూయేజ్ లైన్ల అనుసరించి ఈ పైపు నీళ్లు పారుతుండడం కలుషితం కావడానికి దారితీస్తున్నాయి. ప్రతిరోజూ కొన్ని గంటల వరకే పైపుల ద్వారా నీరు సరఫరా అవుతుండగా, పైపులు లీకై చాలావరకు నీళ్లుమట్టిలో కలిసిపోతుండటం పరిపాటిగా జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 1.7 బిలియన్ మంది మలమూత్రాలమయమైన నీటినే తాగునీటిగా వినియోగిస్తున్నారని 2022 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. నీటిసరఫరా చెప్పుకోతగినంతగా మెరుగుపడినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సరఫరాలో లోటు కనిపిస్తోంది. హర్ ఘర్ జల్ అన్న నినాదం మేరకు కూడా ఇంటింటికీ మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో అందడం లేదు. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు,పార్టీలు మంచినీటి సమస్యను తమ రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నాయి. మిషన్ భగీరథ ఓ పెద్ద మోసం అని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ తీరుపై విమర్శలు గుప్పించింది. బిఆర్ఎస్ కూడా మిషన్ భగీరథతో సురక్షిత నీటిని తెలంగాణ వ్యాప్తంగా ఇచ్చామని బుకాయించింది. 2019లో ముంబైలో పైపుల ద్వారా సరఫరా అయ్యే నీళ్లు నూటికి నూరుపాళ్లు సురక్షితమని పాలకవర్గాలు ప్రకటించాయి. కానీ అంతకుముందు వానాకాలం వచ్చేసరికి ముంబై నగరమంతా నీటి సంబంధిత వ్యాధులతో జనం అల్లాడిపోయారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంచినీటి సమస్యను పరిష్కరించడమే తమ ప్రాధాన్యంగా ఓటర్లకు హామీఇచ్చారు. తాగునీటి సరఫరా తలసరి వాటా 9 లక్షల లీటర్ల నుంచి 10 లక్షల లీటర్ల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు. వాడుక నీటిని రీసైకిల్ చేసి మళ్లీ వినియోగించేలా చేస్తామన్నారు. కానీ చెన్నై సబర్బన్ ప్రాంతం పల్లవరంలో తుపాన్ ప్రభావంతో భారీవర్షాలు కురిసి అక్కడి మంచినీటి వ్యవస్థ దెబ్బతింది. పైపుల ద్వారా వచ్చే కలుషిత నీరు తాగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 34 మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే మంచినీటి సమస్యను ఎన్నికల సమయంలో ప్రచార ఆయుధంగా రాజకీయ పార్టీలు, పాలకులు ఎలా ఉపయోగించుకుంటున్నారో స్పష్టమయ్యింది. 2023లో గ్రామీణ కుటుంబాల్లో కేవలం 40శాతం మాత్రమే తమ ప్రధాన నీటి వనరుగా పైపు నీళ్లను వాడుకున్నారు. అదే విధంగా అర్బన్ కుటుంబాలు 70 శాతం పైపు నీళ్లను వినియోగించారు. ఈ క్రమంలో మంచినీటిని ..మంచినీటిగా సరఫరా చేసే వ్యవస్థలను మెరుగుపర్చాలి. పకడ్బందీగా మంచినీటిని సరఫరా చేయాలి. అలా చేయడం ద్వారా ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి.

## పెద్దగట్టులో జాతర సందడి

- దురాజ్పల్లి ఆలయానికి దేవెరపెట్ట రాక

సూర్యాపేట,ఫిబ్రవరి3(వెలుతురు):

రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతులస్వామి (గొల్లగట్టు) దేవరపెట్టెను కేసారం నుండి ఆదివారం రాత్రి దురాజ్పల్లి ఆలయానికి తరలించారు. ఆదివారం సాయంత్రం కేసారం గ్రామంలో మెంతబోయిన, మున్న వంశస్థులు, బైకానులు దేవరపె÷-టటెలోని దేవతామూర్తులైన లింగమంతులస్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, చౌడమ్మల బొమ్మలను గుడ్డలతో తుడిచి పలుసు, కుంకుమతో బొట్టు పెట్టి బంతి పూలదండలతో అలంకరించారు. కుల పెద్దలు దూప, దీపారాధన చేసి కొబ్బరికాయలు కొట్టి పరమాన్నం నైవేద్యంగా పెట్టి, మొక్కి దేవరపె÷-టటెను ఓ లింగా?ఓ లింగా అంటూ కదిలించారు. ఆదివారం రాత్రి కేసారం గ్రామం నుండి ప్రారంభమైన దేవరపె÷-టటె తరలింపు అర్ధరాత్రి వరకు దురాజ్పల్లి లింగమంతుల స్వామి ఆలయానికి చేరుకుంది. దేవరపె÷-టటెను శనివారం



మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, చీకటాయపాలెం గ్రామం నుండి ఊరేగింపుగా కేసారానికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, డైరెక్టర్లు మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన మల్లయ్య, కుల పెద్దలు మెంతబోయిన పెద్ద నాగయ్య, మెంతబోయిన వెంకన్న, మెంతబోయిన బుచ్చయ్య, మెంతబోయిన సందయ్య, మెంతబోయిన గంగయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన కాదు...

# ప్రజలను వేధించే పాలన..

- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ..



**కూకట్ పల్లి ఫిబ్రవరి 3 వెలుతురు:**
సీఎం రేవంత్ రెడ్డి చేసేది కాంగ్రెస్ ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన అని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో భాగంగా వార్డ్ కార్యాలయంలో ప్రజా పాలనలో అప్లై చేసుకున్న సర్వే లిస్టులో రాని వారికి, కొత్త దరఖాస్తుల స్వీకరణ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ప్రజాపాలన 6 గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించి అందులో 40% మాత్రమే ఎంట్రీలు చేశారని ఎంట్రీలు అయిన వాటిలో కూడా కేవలం ఒక్క పథకం మాత్రమే అందుకుంటున్న ప్రజలు ఎంతోమంది ఉన్నారని అన్నారు. కొత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నప్పటికీ కేవలం ఇందిరమ్మ ఇండ్లకు మాత్రమే స్వీకరించడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏవైతే ఆరు గ్యారంటీలు ఉన్నాయో వాటికి కూడా స్వీకరించాలని పేర్కొన్నారు. నేటి వరకు చేసిన ఇందిరమ్మ ఇండ్లు సర్వే కేవలం వెరిఫికేషన్ మాత్రమే కాబట్టి వారికి ఇండ్లు ఎప్పటి వరకు ఇస్తారు ఎక్కడ ఇస్తారు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. కొత్త రేషన్ కార్డుల నిరంతర ప్రక్రియని దరఖాస్తుల స్వీకరించట్లేదు ఎప్పుడు స్వీకరిస్తారన్నది స్పష్టత ఇవ్వాలనీ ఇలా ప్రజలను మభ్యపెట్టి వారిని వార్డ్ ఆఫీసుల చుట్టూ తిప్పుతూ ప్రజలను ఇబ్బంది పెడుతూ ఇంకా ఎన్ని రోజులు పబ్బం గడుపుతారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే ప్రజల తరఫున అమలు చేసే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

## లక్ష డప్పుల వేయి గొంతుల బహిరంగ సభకు అనుమతి ఇవ్వాలి

- ప్రభుత్వానికి కానీ, శాంతి భద్రతలకు ఆటంకం లేకుండా బాధ్యత తీసుకుంటా
- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి మొతుకుపల్లి నర్సింహులు లేఖ



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**
ఫిబ్రవరి 07 న హైదరాబాద్ నగరంలో తలపెట్టిన 'లక్ష డప్పులు-వేయి గొంతులు' మాదిగలు బహిరంగ సభకు రాష్ట ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం అన్ని రకాలుగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రికి ఈ లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నా. ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ఒక వైపు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడం, రాష్ట ప్రభుత్వం కూడా అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం రాష్ట మాదిగలు ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం. ప్రభుత్వానికి కానీ, శాంతి భద్రతలకు ఎక్కడ ఆటంకం లేకుండా నిర్వహించే బాధ్యత ను తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఈ లేఖ ద్వారా కోరుతున్నా. దయచేసి సభకు అన్ని రకాలుగా అనుమతి ప్రభుత్వం తరుపున ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన కులగణన సర్వే నివేదికలో బీసీల జనాభా శాతాన్ని తక్కువగా చూపారు.

- జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**
సమగ్ర కులగణన పూర్తి స్థాయిలో జరగలేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన సర్వే నివేదిక తప్పులతడకగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుంది. మా అంచనా ప్రకారం తెలంగాణ జనాభాలో బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉండాలి. గతంలో కంటే ఇప్పుడు బీసీ జనాభా తగ్గినట్లు చూపించారు. బీసీల కులాల వారీగా జాబితా ఇవ్వాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.







హైదరాబాద్ లోని హబ్సిగూడ కినారా గ్రాండ్ హోటల్ లో ఆల్కలైన్ ప్యూర్ జల్ ప్రారంభ కార్యక్రమంలో ఎం.డి ఖాజా హుస్సేన్, డైరెక్టర్ సుజాత గారితో కలిసి ప్రారంభించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**

# పట్నం తహసీల్దార్ కార్యాలయంకు తాళం వేసిన కాంట్రాక్టర్ దానయ్య

- కార్యాలయం ఎదుట బైఠాయించిన దానయ్య
- తనకు రావాల్సిన బిల్లు చెల్లించాలని డిమాండ్





**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 3:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఓ ప్రభుత్వ కార్యాలయంకు తాళం వేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ సంఘటన కు సంబంధించిన వివరాలు ప్రకారం ఇబ్రహీం పట్నం లోని మండల తహసీల్దార్ కార్యాలయం కు కాంట్రాక్టర్ దానయ్య తాళం వేశారు, తనకు ప్రభుత్వ కార్యాలయం నిర్మాణపు పనులను సంబంధించిన బిల్లు చెల్లించాలని బాధితుడు అనేక సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో కాంట్రాక్టర్ దానయ్య సోమవారం నాడు మండల కార్యాలయం గేట్ కు తాళం వేసి గేట్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు,కార్యాలయం నిర్మాణ పనులను పూర్తి చేసిన అనంతరం తనకు రావాల్సిన బిల్లులు రాకపోవడంతో బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు, అధికారులకు వినతి పత్రాలు అందించి తనకు వచ్చే బిల్లు ను చెల్లించాలని అనేక సార్లు విన్నవించినా పట్టించుకోలేదని దానయ్య ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే స్పందించి బిల్లు చెల్లించి న్యాయం చేయాలని దానయ్య డిమాండ్ చేశారు,



హైదరాబాద్ జిల్లా టీజీవో డైరీ 2025 నీ ఆకునూరు మురళి విద్యా కమిషన్ చైర్మన్ గారికి బహుకరించిన ఎంబీ క్రిష్ణా యాదవ్ తదితరులు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**


## రోడ్డు ప్రమాదంలో గన్ మెన్ శ్రీనివాస్ మృతి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వద్ద గన్ మెన్ గా ఉన్న శ్రీనివాస్

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3:**
చేవెళ్ల నియోజక వర్గం ఎమ్మెల్యే కాలే యాదయ్య గన్ మెన్ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన జరిగింది. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు, అయితే శంకర్ పల్లి మండలం బుకాల్పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గత కొంతకాలంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వద్ద గన్ మెన్ గా పనిచేస్తున్నాడు, బీరప్ప జాతర కు వెళ్ళాడు, తిరుగు ప్రయాణంలో కొండకల్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు,ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు , అలాగే ఈ సంఘటన పై చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సంతాపం తెలియజేశారు ,అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరారు, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యాదయ్య హామీ ఇచ్చారు,



# పకడ్బందీగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ :కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 3:**
ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి ఈ నెల 10న తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల



నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి



అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 60 వేల 696 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కలిగించాలని, గ్రామాలలో టామ్ టామ్ ద్వారా తెలియ చెప్పాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, ఆరోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగష్టు మాసాలలో నివారణ దినోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, అన్నం తిన్న తరువాత ఒకటి నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడి చేసి, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడి చేసి 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగే విధంగా వేయాలని సూచించారు. పిల్లలకు మాత్ర వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యాశాఖతోపాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సంగీత, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, సంబంధిత జిల్లా అధికారులు,తదితరులుపాల్గొన్నారు.

# ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద సీపీఎం ధర్నా

- కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ ఆందోళన




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3:**
ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ (ఎం )గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నిరసన కార్యక్రమంను నిర్వహించారు, ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, అలాగే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంకు సరైన న్యాయం చేయలేదని విమర్శించారు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, అలాగే గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసిందని విమర్శించారు, ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు రాపర్తి వెంకటేష్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

# మేడ్చల్ మల్కాజ్ గిరి కలెక్టరేట్ ప్రజావాణి కి 61 ఫిర్యాదులు: కలెక్టర్



**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, ఫిబ్రవరి 3:**
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (61 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గన్ మెన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 50,000 ఆర్థిక సహాయం అందించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**శంకర్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 3**
శంకర్ పల్లి మండలం బుల్కాపూర్ కు చెందిన ముత్తంగి శ్రీనివాస్ (28) వికారాబాద్ ఏఆర్ కానిస్టేబుల్ ప్రస్తుతం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య గన్ మెన్ గా పనిచేస్తున్నారు. కొండకల్ గ్రామం నుండి వెలిమెల వరకు తన బైక్ పై వెళుతుండగా, వెలిమెల తండా గ్రామం



శివారు వద్దకు చేరుకోగానే, అకస్మాత్తుగా ఒక అడవి పంది రోడ్డుకు అడ్డంగా వచ్చింది. ఒక్కసారిగా శ్రీనివాస్ రోడ్డు పక్కన పడి గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు. ఈ విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పటాన్చెరు గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి కి చేరుకున్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ గన్ మెన్ నాతో సన్నిహితంగా ఉండేవాడు. నా దగ్గర గత నాలుగు సంవత్సరాలు నుంచి నా దగ్గర గన్ మెన్ పని చేస్తున్నాడు.. సమయపాలనకు వచ్చి అందరితో సన్నిహితంగా ఉంటూ తన డ్యూటీ తాను చేసుకునేవాడు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే.

# జీహెచ్ఎంసీ , మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్స్ తొలగింపు : బొడ్డు బిక్షపతి గౌడ్.

- టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ ఇచ్చిన వినతికి జవాబుగా తెలంగాణ లా సెక్రటరీ రెండ్ల తిరుపతి వివరణ



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 3:**
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని రకాల స్టాండింగ్ కౌనసెల్స్ జీహెచ్ఎంసీ, మున్సిపల్ మొదలగు లా సెక్రటరీ పరిధిలో గత గవర్నమెంట్ లో నియమించిన అందరిని ఒక నెల వేతనం ఇస్తూ ఇన్స్ట్రక్షన్ 9 ఆఫ్ తెలంగాణ లా ఆఫీసర్స్ ప్రకారం నవంబర్ 14-2024 లో తొలగించినట్లుగా తెలిపారు. జీ,ఓ. నంబర్స్ 603 నుండి 762 వరకు విడుదల చేసి ప్రతి అభ్యర్థి కి వ్యక్తిగతంగా, అడ్వకేట్ జనరల్ గా ,అదనపు అడ్వకేట్ జనరల్ , తెలంగాణ లోని అందరు జిల్లా జడ్జి ,అందరు జిల్లా కలెక్టర్ లకు సమాచారం పంపడం జరిగిందని బొడ్డు భిక్షపతి తెలిపారు, ఈ విషయం పై తగిన చర్యలు తీసుకొనేందుకు అడ్వకేట్ జనరల్ ,అదనపు అడ్వకేట్ జనరల్ ,రంగారెడ్డి జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ మరియు రంగారెడ్డి జిల్లా జడ్జి లను కలిసి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారని భిక్షపతి గౌడ్ తెలిపారు,ఈ కార్యక్రమం లో టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి



గౌడ్, గవర్నమెంట్ ప్లీడర్ రాజకుమార్, వైస్ చైర్మన్స్ తిప్పరెడ్డి పుల్లారెడ్డి, కుచన జయరాజ్, కన్వీనర్ గొరిగే పవన్, లీగల్ సెల్ సభ్యులు రమేష్ రెడ్డి, బాలగోని నరేందర్ గౌడ్, ముకేశ్ దుబే మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు,

# రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి (62) ఫిర్యాదులు: కలెక్టర్ నారాయణ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3:**
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (62) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ- 44, ఇతర శాఖలు - 18, మొత్తం 62 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# 2004-2005 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

\- జడ్.పి.హెచ్.ఎస్ పర్వేద

**శంకర్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 3**
పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికకు చెందిప్ప గ్రామం మన ఊరు పామ్ ల్యాండ్ వేదికయింది పర్వేద గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ 2004-2005 విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజు మన ఊరు పామ్ ల్యాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఒకరికి ఒకరు పరిచయం చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకుంటూ సరదాగా గడిపారు. అప్పుడు బెత్తంతో కొట్టిన టీచర్లతో మళ్ళీ కొట్టించుకున్నారు . వారి ఆనందానికి అవధులు లేవు స్టూడెంట్ ఎంత పెద్ద ఎత్తు ఎదిగిన టీచర్ దగ్గరికి రాగానే వాళ్ల స్థాయిని మరిచిపోయి చిన్నపిల్లల వాళ్ళ దగ్గర వాలిపోయారు .మధుర తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు పాఠశాలలో గడిపిన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు.
పాఠశాలలో చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మరియు ముఖ్య అతిథిగా అనిల్ కుమార్, తోటి ఉపాధ్యాయులు మోహన్ రావు, సంగారెడ్డి, రాములు, సంధ్యారాణి, సీతామహాలక్ష్మి, అనంత కిషన్ రావు, ఎల్లయ్య, సదాలక్ష్మి, రవీందర్ రెడ్డి, శ్రీరాములు, లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, మంగమ్మ పాల్గొన్నారు.





## ఘనంగా జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం



**శంకర్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 3**

జాతీయ మహిళా డాక్టర్ రోజుని పురస్కరించుకొని సోమవారం స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ కరెస్పడేంట్ వారి పాఠశాల విద్యార్థులు తో కలిసి స్థానిక డెంటల్ డాక్టర్ నీరజని సన్మానించారు. జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం అనేది వ్యక్తిగత జీవితాలు మరియు సమాజాలకు వైద్యులు చేసిన సేవలను గుర్తించడానికి జరుపుకునే రోజు . రోజు గుర్తుగా ఉపయోగించే స్మారక సంఘటనపై ఆధారపడి తేదీ దేశం నుండి దేశానికి మారుతుంది. కొన్ని దేశాల్లో ఈ రోజును సెలవు దినంగా గుర్తిస్తారు . ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలోని రోగులు మరియు లబ్ధిదారులు జరుపుకోవాలని భావించినప్పటికీ , ఇది సాధారణంగా ఆరోగ్య సంరక్షణ సంస్థలచే జరుపబడుతుంది . అని సమాజంలో డాక్టర్ల యొక్క విలువలను పిల్ళల్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంజీత్ కుమార్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్ మరియూ విద్యార్థులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**శంకర్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 3**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శిశు మందిర్ స్కూల్ లో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో మూడు అడుగుల ఎత్తు, రెండున్నర క్వింటాళ్ల బరువు గల నూతన సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 55 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డా. జయప్రకాష్, రామ్మోహన్, కార్యదర్శులు శ్రీపాల్ రెడ్డి, గోపాల్, కోశాధికారులు విశ్వనాథ్, దిలీప్, సాంగ్ పెద్దలు సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ దామోదర్ రెడ్డి, జిల్లా సహ కార్య వాహ నర్సింలు, నాగిరెడ్డి, అచ్చిరెడ్డి, కనకయ్య, పాఠశాల మాతాజీల బృందం, పోషకులు పాల్గొన్నారు.

## రామన్నపేట భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వనం అంజయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 3**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వనం అంజయ్య రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు ఉత్తర్వులు జారీ చేశారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య కి ధన్యవాదాలు తెలిపారు. వనం అంజయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యుడు దావునూరి వెంకటేశం, ముగ్గు నరసింహ, రమేష్ , గట్కు శ్రీనివాస్ భైరబోయిన రమేష్ ,హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాపై నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## దండిగా కదలాలి దండోరా మోగించాలి....

- ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం లక్షల డప్పులను విజయవంతం చేయాలి ...
- మాదిగ జర్నలిస్టుల ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జిడిమెట్ల రవీందర్



**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 03:**

దండిగా కదిలి దండోరా మోగించాలని ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ తలపెట్టిన లక్షల ది డప్పుల ,వేలాది గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు అందుకొని స్థానిక మునుగోడు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో గోడ పత్రికలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్య సాధన కోసం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ప్రతి మాదిగ ముందు ఉండి విజయవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పందుల మల్లేష్, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుర్రాల పరమేష్, సీనియర్ జర్నలిస్ట్ పడాల నాగయ్య, పందుల భాస్కర్, జర్నలిస్టు సంఘం నాయకులు దుబ్బ విజయభాస్కర్, మేడి యాదయ్య, భీమనపల్లి సైదులు, పందుల నరసింహ, పందుల పాండరి, బోయపర్తి సైదులు, పందుల రాజేష్,సునీల్ సులేమాన్, దుబ్బ అనిల్, పందుల వీరేశం ఇరిగి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 80 లక్షల ఆభరణాలతో పరారైన బంగారు వ్యాపారులు అరెస్ట్...

- వివరాలు వెల్లడించిన జహీరాబాద్ పట్టణ ఎస్ ఐ ఎం కాశీ నాథ్..




**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**

ప్రజల వద్ద నుండి బంగారు అభరణాలను రూపు రేఖలు మార్చి తయారు చేసి ఇస్తామని బంగారు ఆభరణాలు తీసుకొని ఉడాయించిన ముగ్గురిని పోలీసులు పట్టుకుని రిమాండ్ కు పంపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పోలీస్టేషన్లో సోమవారం పట్టణ ఎస్ ఐ ఎం కాశీ నాథ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. జహీరాబాద్ పట్టణంలోని నాగుల కట్ట వీధిలో ఎస్ఎండి జువెలరీస్ యజమానులు మహబూబ్ పాషా, అఫ్రిది పాషా, సమాధాని భాష ముగ్గురు వ్యాపారస్తులు కలిసి బంగారు ఆభరణాలను ప్రజల వద్ద నుండి తీసుకొని బంగారు అభరణాల డిజైన్ మార్చి, మెరుగుపరిచి ఇస్తామని తీసుకొని వెళ్లి బంగారు ఆభరణాలు ఇవ్వకుండా, ఎగ్గొట్టేందుకు గాను షాప్ మూసివేసి పారిపోయారు. వీరు వినియోగదారుల నుండి తీసుకున్న బంగారు ఆభరణాల విలువ దాదాపు 80 లక్షల వరకు ఉంటుందని జహీరాబాద్ పోలీసులు తెలిపారు. బంగారు ఆభరణాలు తీసుకొని పారిపోయిన బంగారు వ్యాపారస్తులు బంగారు దుకాణాన్ని ఖాళీ చేసేందుకు ప్రయత్నిస్తుండగా జహీరాబాద్ పోలీసులు ముగ్గురు వ్యాపారస్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. అదేవిదంగా వారి బాధితులు ఎవరైన ఉన్నచో జహిరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగలరని పట్టణ ఎస్ ఐ కాశీ నాథ్ కోరారు.

## వినూత్న ఆలోచన గలిగిన విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం

- అస్లాం ఫారుఖీ, జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**

వినూత్న ఆలోచనలు కలిగిన విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అస్లాం ఫారుకి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని వివిధ సమస్యలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని వాటి పరిష్కార మార్గాలను అన్వేషించాలి అని తెలిపారు. వినుత్న ఆలోచనలను యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ వారికి పంపడం జరుగుతుంది అన్నారు. వారు ఉత్తమమైన ఆవిష్కరణను పరిశీలించి దానికి ఇన్వెస్టర్స్ ద్వారా గ్రాంట్ ను సమకూరుస్తారనీ, తద్వారా వారి ఆలోచనలను వ్యాపారంగా మరిచి పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం కల్పిస్తున్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్. బి, లచ్చయ్య, నరహరి మూర్తి, డాక్టర్. రియాజ్ ఖాన్, ముజఫర్ అలీ, డాక్టర్. రూబీయా మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొప్పులపల్లిలో రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణం సంపూర్ణం

- ఘనంగా యంత్ర ప్రతిష్ఠ, రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, యజ్ఞం
- అంగరంగ వైభవంగా రేణుకా ఎల్లమ్మ జమదగ్ని ల కళ్యాణం




**వెలుతురు కొప్పులపల్లి, మాసాయిపేట, ఫిబ్రవరి, 3:**

మెదక్ జిల్లా, మాసాయిపేట మండలం, కొప్పులపల్లి లో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణం సంపూర్ణం చేసి తూప్రాన్ పెద్దచెరువుకట్ట ఆంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు సాలాక ఆత్రేయశర్మ అద్వర్యంలో, 11మంది వేధ బ్రాహ్మణోత్తములచే ఫిబ్రవరి 1శనివారం నుండి 3వ తేదీ సోమవారం వరకు యంత్ర ప్రతిష్ఠ,విగ్రహ ప్రతిష్ఠ, యజ్ఞం,రేణుకా ఎల్లమ్మ జమదగ్ని ల కళ్యాణం అంగరంగ వైభవంగా కనుల పండువగా నిర్వహించారు. సాయంత్రం గంగా స్నానం, పోచమ్మ కు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అవాహిత దేవతా పూజలు, ఆదివాసంగ హెూమాలు, గర్త సంస్కారం, కళాన్యాసాలు, ప్రాణ ప్రతిష్ట, జయాధులు, బలి, ధృక్ బలి, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, మహ దాశీర్వదములు, తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గంగా స్నానం పోచమ్మ కు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కొప్పులపల్లి గౌడ సంఘం సభ్యులు, వారి బంధువులు, పరిసర గ్రామాల భక్తులు, కిషన్ గౌడ్, మురళీ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలి...

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్..




**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**

గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెలా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఒక నెల నుండి నాలుగు నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉండడంతో కార్మికులు ఏ రకంగా జీవనం కొనసాగిస్తారని, తక్షణమే ఈ అసెంబ్లీ సమావేశాల్లో కనీస వేతనం 26వెలకు పెంచాలని, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, 26వేల వేతనం ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ జహీరాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ వేతనాలు రాకపోవడంతో గ్రామ పంచాయతీ కార్మికులు అప్పులు చేసి బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో పాటు పెరుగుతున్న ధరలకనుగుణంగా రాబోయే అసెంబ్లీ సమావేశాలలో కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, ఈఎస్ఐ, పీఏఫ్, ప్రమాద బీమా ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, తదితర సమస్యల పరిష్కారం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేస్తుందని అన్నారు. లేనట్లయితే ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యేసు, కృష్ణ, జయరాజు, శ్రీనివాస్, తదితరులున్నారు.

## ఘనంగా వసంతపంచమి వేడుకలు

- తన కుమారుడి అక్షరాభ్యసం కార్యక్రమంలో పాల్గొన్న జేపల్లి గ్రామకార్యదర్శి మల్లేష్ యాదవ్ దంపతులు





**వెలుతురు, చారకొండ 03, ఫిబ్రవరి :**

కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వసంత పంచమి వేడుకలు సోమ వారం వైభవంగా నిర్వహించారు. చారకొండ మండలం, జేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.మల్లేష్ యాదవ్ కుమారుడికి వెల్దండలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేప ట్టారు.

## ఎమ్మార్పీఎస్ పల్లివాడ గ్రామ శాఖకి డప్పుల సహకారం చేసిన సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ ,నగేష్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 3**

పల్లివాడ గ్రామంలో ఎమ్మార్పీఎస్ యొక్క రాష్ట్ర ప్రోగ్రాం కార్యక్రమం కోసం లిలక్ష డబ్బులు వెయ్యి గొంతుకలులో భాగంగా సింగల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ, నగేష్ మా వంతు సహకారంగా డప్పుల సహకారం ఎమ్మార్పీఎస్ నాయకులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు.జనపాల లక్ష్మణ్ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి మల్లేశం,సింగపంగ నరసింహ,మేడి నరసింహ,జనపాల మల్లయ్య,కర్రె శ్రీనివాస్,సుక్క యాదయ్య,మల్లెపాక చంద్రయ్య, జోగు మల్లయ్య, తోటకూర దుర్గేష్, బొంగు గణేష్,మల్లెపాక నరసింహ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సత్తయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత లింగస్వామి



**వెలుతురు, సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 3:**

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఉప్పల శ్రీనివాస్ తండ్రి ఉప్పల సత్తయ్య దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తదితరులు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కి ఘన నివాళి



**కౌల్చారం, వెలుతురు న్యూస్ ఫిబ్రవరి3:**

మెదక్ జిల్లా కౌల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణకు తాజా మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ నివాళు లర్పించారు. ఎమ్మెల్సీ సత్యనారాయణ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. కాగా సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ లోని గోకుల్ గార్డెన్ లో సోమవారం ఎమ్మెల్సీ సత్యనారాయణ దశదినకర్మ నిర్వహించారు. చిన్నారపు ప్రభాకర్, పైతర రవితేజ రెడ్డి, ఆది సత్యనారాయణ, ఆది లక్ష్మయ్య, కన్నయ్యవల్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు లీగల్ నోటీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):**

బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హాజరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ ఇవాళ ఈ నోటీసులు పంపింది. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాసన సభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

# ప్రజా బడ్జెట్ మిడిల్ క్లాస్ బడ్జెట్

- 12 లక్షల వరకు నో ఇన్ కం టాక్స్ గొప్ప శుభవార్త...
- కొత్త పరిశ్రమలు ప్రారంభించే మహిళలు ఎస్సీ, ఎస్టీ లకు 2 కోట్ల లోన్
- బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి..



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 03:**
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా బడ్జెట్, మిడిల్ క్లాస్ బడ్జెట్ అని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి అన్నారు. తెలిపారు .ఈ బడ్జెట్ దేశ స్థితి గతినే మార్చే విధంగా ఉందని , ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషకరమన్నారు. 12 లక్షల వరకు నో ఇన్ కం టాక్స్ ఇది చాలా పెద్ద నిర్ణయమన్నారు. అమెరికా ,చైనా తర్వాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయమని, ఈ విషయంలో ప్రతిపక్షాలు బిజెపి ఎదుగుదల చూసి ఓర్వలేకనే బడ్జెట్ పై కామెంట్ చేస్తున్నారన్నారు. బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ లు మొదటిసారి పరిశ్రమలు ప్రారంభించేవారికి 2 కోట్ల రుణం అందిచడం, పేద వర్గాలను ఉన్నత వర్గాలగా తీర్చిదిద్దటానికి చేస్తున్న గొప్ప పరిణామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# అదిలాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా పతంగే బ్రహ్మనంద్



**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన వర్క్ ఎన్నికల నియమావళి ఆధారంగా జిల్లా ఎన్నికల అధికారి శ్రీ బస్వాపురం లక్ష్మీనరసయ్య హైదరాబాద్ లో వారి చేతుల మీదుగా జిల్లా అధ్యక్షుడిగా నియామక పత్రాలను స్వీకరించారు నాపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చిన రాష్ట్ర నాయకులకు మరియు పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారికి అదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్ గారికి మరియు జిల్లా నాయకులకు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలియజేశారు.

# కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవితో మంత్రి సీతక్క

- తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎం.ఏ. ఫహీమ్ ఢిల్లీలో సమావేశం



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 3:**
తెలంగాణ రాష్ట్రంలో చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్ లకు కేంద్రం నుండి రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని తెలంగాణ మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎం.ఏ. ఫహీమ్ కేంద్ర మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి అన్నపూర్ణ దేవిని ఢిల్లీలో కలిసి కోరారు. ప్రస్తుతం తెలంగాణలో అమలుచేస్తున్న స్కీమ్ ల వివరాలు, ఖర్చు చేస్తున్న బడ్జెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్రం ఇచ్చే నిధులలో వాటా పెంచితే చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు మరిన్ని స్కీమ్ లు అమలు చేయొచ్చని సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాలామృతం, బాలామృతం ప్లస్, ఐసిడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలోస్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కులగణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలివ్వొచ్చు

- అన్ని వర్గాలకు ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- తప్పుడు వార్తల వ్యాప్తి చేయడం బలహీన వర్గాలపై దాడే
- వివరాలకు వచ్చిన అధికారులుపై కుక్కలను వదిలారు
- బీసీ రిజర్వేషన్లపై ప్రతి పార్టీ తమ వైఖరి స్పష్టంచేయాలి
- ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటాం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):**
రాష్ట్రంలో 96శాతం సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే చేశామని, సర్వేలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు ఫలాలు అందాలనే ఉన్నత లక్ష్యంతోనే కులగణన సర్వే చేశామని చెప్పారు. సర్వేకు వెళ్లిన అధికారులపైకి కుక్కలను వదిలారని, సర్వే సజావుగా సాగనీయకుండా అనేక అడ్డంకులు సృష్టించారని పొన్నం గుర్తు చేశారు. అప్పుడు సర్వేల్లో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్టు మంత్రి చెప్పారు. కులగణన సర్వేపై తప్పుడు వార్తలను వ్యాపింపజేయడం అంటే అది బలహీనవర్గాలపై దాడే అవుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అడ్డంకులను ఎదుర్కొంటామని మంత్రి చెప్పారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కులగణన సమస్యను పరిష్కరించామని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రతి రాజకీయ పార్టీ స్టాండ్ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. సమగ్ర కులగణన సర్వే చేపట్టిన కేసీఆర్.. ఇప్పటి వరకు ఆ వివరాలను బయటపెట్టలేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశార. పదేండ్ల పాటు సమాచారాన్ని దాచిన ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంలో కవిత మాత్రమే వివరాలు ఇచ్చారని చెప్పారు. మిగతా ఎవరూ తమ వివరాలను సర్వే అధికారులకు వెల్లడించలేదని చెప్పారు.

# తండా ప్రజల దాహన్ని తీర్చిన అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి

- పులమాల శాలువాతో ఘనంగా సత్కారించిన తాండ వాసులు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో గల కోహీర్ మండలంలోని పిచేర్యాగడి పాత తండాలో గత ఏడాది నుండి త్రాగు నిరు సమస్య ఎక్కువ అవ్వడంతో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ గతంలో కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.రామలింగారెడ్డి, మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్,ల ద్రుష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు స్పందించి అధికారుల ద్రుష్టికి తీసుకోబోగా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ధ్వారా మినీ



బోర్ ను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బోరు నుండి 4 ఇంచులు నిరు రావడంతో తాండ వాసుల విజ్ఞప్తి మేరకు జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి, సింగల్ ఫెజ్ బోరును అధికారులతో మాట్లాడి త్రి ఫెస్ బోరుగా మార్చి తన సొంత డబ్బులు రూ.80 వేల రూపాయలను బోరుకు ఖర్చు చేసి తండా ప్రజల దాహన్ని తీర్చి ప్రజలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు కె.ప్రసాద్ రెడ్డి, తాండకు వచ్చి బోరు వద్ద కొబ్బరి కాయలు కొట్టి ఆయన బోరును బటన్ ఒత్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా తండా వాసులు కె.ప్రసాద్ రెడ్డికి పుల మాల శాలువాతో ఘనంగా సత్కారించి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ముఖ్యంగా మహిళాలు హర్షం వ్యక్తం చేస్తూ.. ధన్యవాదాలు తెలిపారు. అలాగే పిచేర్యాగడి తండా ప్రజలు తన వెంట ఏళ్ల వేళలా నడుం బిగించి నడుస్తుంది అని తాండ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వినోద్ రాథోడ్, కోహీర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాథోడ్ వినోద్ కుమార్, తండా వాసులు సోమ్లా నాయక్, విజేందర్, మంగు, నాగశెట్టి,గోపాల్, షేవ్య, శివరాం, మోహన్ చౌహన్, బన్సీలాల్, ఐశ్వర్, సురేష్, పర్సురామ్, కిషన్, సునీల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కోతిరాంపూర్ అల్కాపూర్ లో ఇంటి నెంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి..

- ఇంటి నంబర్లపై, డాక్యుమెంట్లపై సమగ్ర విచారణ చేపట్టండి...
- జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు 9వ డివిజన్ బిజెపికాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ వినతి...

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 03:**
కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ లోని అల్కాపురి కాలనీలో హౌస్ నంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, . లోగడ ఇక్కడి ప్రాంతంలో నకిలీ దస్తావేజుల మూలంగా నష్టపోయిన ప్రజలు, కొనుగోలుదారులు ఎంతోమంది నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని , ప్రజలు నష్టపోకుండా అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని సోమవారం రోజున 9వ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మాసం గణేష్ జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా అల్కాపూర్ లో తప్పుడు ఇంటి నెంబర్ను ఆధారంగా



చేసుకుని స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిది అధికారాన్ని అడ్డం పెట్టుకుని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూములు అమ్మకాలు చేపడుతున్న విషయాన్ని లోబడనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అయినా కూడా ప్రస్తుతం ఇక్కడి అల్కాపురి ప్రాంతంలో ఇంటి నెంబర్ 8 - 6- 359 /A /2/ A/A/1 రేకుల కప్పు గలదానిపై రిజిస్టర్డ్ దస్తావేజును సృష్టించి విక్రయాలు చేపట్టారని, . అసలు ఇంటి నంబర్ పై అనుమానం ,సందేహాలు ఉన్నాయని, ఆ ఇంటి పక్కనే ఉన్న ఇంటి నెంబర్ 8 -3-359 /ఎ /2 /ఎ గల సిరిస్ తో ఉందని, . ఇంటి పక్కనే ఒక సిరీస్ లేకుండా నంబర్లు ఎలా కేటాయించారో తెలియని పరిస్థితి ఉన్నందున ఈ ఇంటి నంబర్ పై , రిజిస్టర్ దస్తావేజు పై విచారణ జరపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఏదో ఇంటి నెంబర్ను సృష్టించి అల్కాపురిలో ఇలాంటి విక్రయాలు జరుపుతు తప్పుడు దస్తావేజులు సృష్టిస్తున్నారని, అందుకే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలు కొనుగోలుదారు నష్టపోకుండా తగిన నివారణ చర్యలు చేపట్టగలరని మాసం గణేష్ విజ్ఞప్తి చేశారు.

# రూ. 10.09 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్







(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో , ఫిబ్రవరి 3:**
జీహెచ్ఎంసీ పరిధిలో అహ్లాదక వాతావరణం కల్పించేందుకు పెద్ద ఎత్తున బ్యూటిఫికేషన్, పార్కుల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం పంజాగుట్ట ఎన్.ఎఫ్.సి జంక్షన్ వద్ద రూ.10.09 కోట్ల వ్యయంతో చేపట్టి వివిధ అభివృద్ధి పనులను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం.10 లో రూ. 32 లక్షలతో చిల్డ్రన్ లెర్నింగ్ అండ్ ప్లే పార్కు, రూ. 2.82 కోట్లతో ఎన్.ఎఫ్.సి జంక్షన్ అభివృద్ధి, రూ. 3.80 కోట్లతో పంజాగుట్ట ఫ్లైఓవర్ బ్యూటిఫికేషన్, రూ.3.15 కోట్లతో సోమాజిగూడ జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నగర ప్రజలకు అహ్లాదకర వాతావరణం కల్పించేందుకు జీహెచ్ఎంసీ వ్యాప్తంగా జంక్షన్ల అభివృద్ధి, ఫ్లైఓవర్ల కింద వర్టికల్ గార్డెన్ ల ఏర్పాటు, భావితరాలకు స్ఫూర్తి నిచ్చే విధంగా పెయింటింగ్ వేయడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను మరింత పెపొందించే విధంగా జంక్షన్లను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. త్రాగునీరు, వీధి దీపాలు, శానిటేషన్ సమస్యలను ఎప్పటికప్పుడు రివ్యూ చేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో నీటి సరఫరా మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర ప్రజలు సూచనలు సలహాలు ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ నగరంలో బ్యూటిఫికేషన్ పనులతో పాటు శానిటేషన్ ను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా ఎన్ ఫోర్స్ మెంట్ విభాగంతో గట్టి నిఘా ఏర్పాటు చేసి నివారించడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు సుమారు 42 లక్షల రూపాయలను ఛలాన్ వేయడం జరిగిందని తెలిపారు. కమర్షియల్ కాంప్లెక్స్, వ్యాపార సముదాయాల వద్ద డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జీవీపీలను శాశ్వతంగా తొలగించేందుకు బిన్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిల సహకారంతో శానిటేషన్ పై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, సోమాజీగూడ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, ఎస్.ఇ రత్నాకర్, ఈఈ లు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,






# మంచు ఫ్యామిలీలో ఆస్తి చిచ్చు

- కలెక్టర్ ముందు హాజరైన తండ్రీకొడుకులు




**హైదరాబాద్, ఫిబ్రవరి 3( వెలుతురు):** మంచు ఫ్యామిలీలో ఆస్తి తగాదాలు కొనసాగుతున్నాయి. ఆస్తి తగాదాలో భాగంగా సోమవారం మధ్యాహ్నం నటుడు మోహన్ బాబు, మంచు మనోజ్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లారు. డాక్యుమెంట్స్ తో కలెక్టరేట్ కార్యాలయం లోపలికి వెళ్లారు మనోజ్. కలెక్టరేట్ కార్యాలయంలోని మెజిస్ట్రేట్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎదుట విచారణకు హాజరయ్యారు . మోహన్ బాబు ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఇద్దరికీ నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే.. జనవరి 18న మోహన్ బాబు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రంగారెడ్డి జిల్లా జల్ పల్లిలో ఉన్న తన ఆస్థులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని .. తన నివాసంలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేసి తనకు అప్పగించాలని కలెక్టర్‌ను కోరారు. మనోజ్ జల్ పల్లిలోని ఫామ్ హౌస్ లో ఉంటున్నారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని కలెక్టర్ ను మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదు పై స్పందించిన జిల్లా కలెక్టర్.. పోలీస్ ల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్నారు. అనంతరం జల్ పల్లి లోని ఫామ్ హౌస్ లో ఉంటున్న మంచు మనోజ్ కి నోటీసులిచ్చారు కలెక్టర్. ఈ క్రమంలోనే మనోజ్ తన లీగల్ టీంతో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిశారు. ఆస్తుల వివాదంపై చర్చించారు. మళ్ళీ ఫిబ్రవరి 3న విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మనోజ్ ఇవాళ విచారణకు హాజరయ్యారు.

# కుంభమేళా తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం

- అధికారులపై చర్యలు తీసుకోవాలన్న పిల్ తిరస్కరణ
- అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సుప్రీం సూచన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3( **వెలుతురు**): కుంభమేళా తొక్కిసలాట సంఘటన దురదృష్టకరమని, ఆందోళన కలిగించే విషయమని సోమవారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఉత్తరప్రదేశ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ దేశ వ్యాప్తంగా వచ్చే భక్తుల భద్రత విషయంలో ఆదేశాలు ఇవ్వాలంటూ దాఖలైన పిల్‌ను తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది ఇటీవల సుప్రీం కోర్టులో పిల్ వేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన విధానపరమైన మార్గదర్శకత్వాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై యూపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈ సంఘటనపై జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతోందని, ఇదే తరహాలో ఓ పిల్ హైకోర్టులో దాఖలైందని సుప్రీంకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనల విన్న అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలు ఇచ్చింది.

# చంద్రబాబుతో నటుడు సోనూసూద్ భేటీ

- ట్రస్ట్ తరఫున నాలుగు అంబులెన్సుల అప్పగింత
- సూద్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు



**అమరావతి:,ఫిబ్రవరి 3( వెలుతురు):**
సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాహనాలు అందించినందుకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. సీఎం చంద్రబాబుతో భేటీ అనంతరం సోనూసూద్ మీడియాలో మాట్లాడారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ ఫెసిలిటీ అభివృద్ధి చేయడంలో మా వంతు కృషి చేస్తున్నా. చాలా మంది అంబులెన్స్‌లు కావాలని అడిగారు. అందుకే ఎమర్జెన్సీ లైఫ్ సేవింగ్ కోసం వాటిని అందిస్తున్నా. ఏపీ ప్రజలు నా హృదయానికి చాలా దగ్గరగా ఉంటారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏపీ నా రెండో ఇల్లు లాంటింది. ఇక్కడి ప్రజలు నన్ను ఉన్నతస్థాయిలో నిలబెట్టారు. నా భార్య ఏపీకి చెందిన మహిళే. ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటా. ప్రతి ఒక్కరూ గొప్పవారు అయ్యాక సమాజానికి సేవ చేయాలి. నటులు సైతం సినిమాల్లో నేమ్, ఫేమ్ సంపాదించాక తిరిగి సొసైటీకి ఎంతో కొంత ఇవ్వాలి. కొవిడ్ సమయం నుంచీ నేను చంద్రబాబుతో టచ్‌లో ఉన్నానని అన్నారు. మొదటిసారిగా ఏపీకే అంబులెన్స్‌లు ఇచ్చా. నా ఫౌండేషన్ ప్రతి సామాన్యుడి కోసం పని చేస్తోంది. నేనూ సామాన్యుడిగానే ఉండాలని అనుకుంటా. ప్రజలకు సేవ చేయడానికే రాజకీయ నాయకులు ఉన్నారు. సీఎంకు ఇప్పుడే నాలుగు అత్యాధునిక అంబులెన్స్‌లు ఇచ్చా. అందులో టాప్ ఫెసిలిటీలు ఉన్నాయి. మేము ఇచ్చే వాహనాలను నడపేందుకు డ్రైవర్లు కావాలి, మెయిన్‌టనెన్స్ చేయాలి. ఆ సపోర్ట్ ఏపీ ప్రభుత్వం నుంచి వస్తోంది. రాష్ట్రంలో వాటి అవసరం ఎవ్వరికి ఉన్నా వాడుకోవచ్చు. సీఎం చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇది చాలా మందిని ఇన్‌స్పైర్ చేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నన్ను ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమంటే నేను రెడీ. తెలుగులో సినిమాలు చేయలేకపోవడానికి ఫతే సినిమా నిర్మాణంలో బిజీగా ఉండడమే కారణం. ఈ సినిమాకు సిరీస్ కూడా ఎ÷–లాన్ చేస్తున్నానని' చెప్పారు.

# డేటాకు భద్రత, రక్షణ ఉందా..!

**హైదరాబాద్, ఫిబ్రవరి3( వెలుతురు):**
'ఇది నా వ్యక్తిగత వ్యవహారం.. ఇందులో జోక్యం చేసుకోవద్దు!' తరచూ ఈ మాట వింటుంటాం.. నిజానికి నేటి డిజిటల్, గ్లోబల్ ప్రపంచంలో ఆ మాటకు విలువ లేకుండా పోతోంది. ఎందుకంటే వ్యక్తిగత అభిరుచులు, ఆసక్తుల నుంచి సమస్త సమాచారం ప్రతి నిత్యం తస్కరణకు గురవుతూనే ఉంది! గోడలకు చెవులుంటాయనేది పాత సామెత.. కానీ, నేడు.. అంతటా చెవులు.. కళ్లు.. విప్పార్చి, విశ్లేషించి.. జీవితాలను తల్లకిందులు చేసేందుకు తయ్యారుగా ఉంటున్న పరిస్థితి.స్మార్ట్ ఫోన్,ల్యాప్‌టాప్‌లలోఉన్న సమస్త సమాచా రాన్ని సేకరించి బ్యాంకు ఖాతాలను కొల్లగొడుతున్న, వ్యక్తిగత జీవితా లను రోడ్డునపడేస్తున్న ఉదంతాలు కోకొల్లలు. అందుకనే సమాచార పరిరక్షణ ఇప్పుడొక సవాలుగా మారింది. ఈ నెల 28న 'అంతర్జాతీ య సమాచార పరిరక్షణ దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం. ఏదో సందర్భంలో.. దేని కోసమో మనం ఇచ్చిన ఆధార్, పాన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు తదితర వివరాలను దుర్వినియోగం చేస్తున్న తీరు, కొన్ని యాప్స్‌లో ప్రత్యక్షమైన ఉదంతాలు తరచూ మనకు కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాంటి మోసాలన్నింటిపై, ప్రజలకున్న హక్కులపై, ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలపై అవగాహన కల్పించేందుకు ఉద్భవించిందే 'ఇంటర్నేషనల్ డేటా ప్రైవసీ డే'. 1981 జనవరి 28న కౌన్సిల్ ఆఫ్ యూరప్ ఓ కన్వెన్షన్‌ను నిర్వహించడం ద్వారా ఈ దినోత్సవానికి అంకురార్పణ చేసింది. సైబర్ క్రైమ్, డేటా సిస్టమ్‌ల సమగ్రత, సైబర్ స్పేస్‌లో గోప్యత తదితర అంశాలపై ఈ కన్వెన్షన్ చర్చించింది. 2007లో తొలిసారి యూరోపియన్ డేటా ప్రొటక్షన్ డేగా జనవరి 28ని ప్రకటించారు. అమెరికాలోని హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ 2009లోనూ, ఆ తరువాత సెనెట్ 2010, 2011లోనూ జాతీయ డేటా గోప్యతా దినోత్సవాన్ని గుర్తించాయి. తదనంతరం ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవం అమలు చేయడం ప్రారంభమైంది.దుర్వినియోగం ఇలా..: మనం ఇతరులతో చేసే చాటింగ్‌లు, వాయిస్, వీడియో మెసేజ్‌లతోపాటు పిచ్చాపాటిగా మాట్లాడినవి వినే సదుపాయం ఉంది. మన ఇష్టాయిష్టాలు తెలుసుకుని, వాటి ఆధారంగా డేటా రూపొందించి, క్షణాల్లో ఎవరెవరికో చేరిపోతోందని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. ఫోన్‌లు వినియోగించేటప్పుడు వాటి కళ్లు తెరిచి వుండే సాంకేతికత ఉందంటున్నారు. వీటన్నింటి వల్ల తమ డేటా, బ్యాంకు ఇతర వివరాలు ఎలా లీకవుతున్నాయో తెలీక పెద్దలు, సామాజిక మాధ్యమాల్లో దుండగుల బారినపడి పిల్లలు తల్లడిల్లుతున్నారు. ఎదుర్కోవడం ఎలా?: పౌరుల డేటా పరిరక్షణలోనూ, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావాల నుంచి పిల్లలను పరిరక్షించుకోవడంలో, ప్రజలందరికీ అవగాహన కల్పించడంలో చాలా దేశాలు మనకంటే ముందున్నాయి. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల్లో 137 దేశాలు చాలా కాలం క్రితమే డేటా పరిరక్షణ చట్టాలు తీసుకొచ్చాయి. అమెరికాలో 13 ఏళ్లలోపు



పిల్లలు ఆన్‌లైన్‌ను వినియోగించడంపై కఠిన నిబంధనలున్నాయి. యూరప్‌లో 16ఏళ్ల లోపు పిల్లలకు తల్లిదండ్రుల అనుమతి అవసరం. సామాజిక మాధ్యమాల్లో 16 ఏళ్ల లోపు పిల్లల ప్రవేశంపై ఆస్ట్రేలియా ఇటీవలే పూర్తి నిషేధం విధించింది. సామాజిక మాధ్యమాలు పసివాళ్ల నుంచి పెద్దల వరకూ వాళ్ల మెదళ్లలో కులం, మతం, ప్రాంతం లాంటి అస్తిత్వ విషబీజాలు నాటి, అంతరాలను తీవ్రతరం చేస్తున్నాయి. అంతేకాకుండా హింస, అశ్లీలతను పెంచి పోషిస్తూ ఎందుకూ కొరగాకుండా చేస్తున్నాయి. వీటన్నింటికీ ప్రజాచైతన్యంతోనే అడ్డుకట్ట పడాలి. అంతర్జాతీయ సంస్థలు తమ ప్రయోజనాల కోసం డేటా చౌర్యానికి పాల్పడుతున్నాయి. ఇలాంటి సమాచార గూఢచర్యంలో బందీ కాకూడదని చైనా గూగుల్, మేటా, వాట్సాప్ వంటి వేదికలకు తన దేశంలో అవకాశం ఇవ్వకుండా, సొంత నెట్‌వర్క్‌లను వినియోగిస్తోంది. బాలబాలికలు ఉపయోగించే మొబైళ్లలో హింస, నేరప్రవృత్తి, లైంగిక ప్రేరేపణ పెంచే సైట్లపైన, సమాచారంపైన గట్టి నియంత్రణను అమలు చేస్తోంది.
మనదేశంలో..: మనం డిజిటల్ యుగంలోకి ప్రవేశించి, మూడు దశాబ్దాలు దాటింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – 2000 చట్టం వచ్చినా పౌర సమాచారం గోప్యతకు సంబంధించి పెద్దగా ఉపయోగపడింది లేదు. పౌరుల వేలిముద్రలు, బ్యాంకు ఖాతాలు సహా వివరాలన్నింటినీ సేకరించే ఆధార్ వ్యవస్థ తీసుకొచ్చిన తరువాత కూడా డేటా పరిరక్షణకు అవసరమైన చట్టాన్ని కేంద్రం తీసుకురాలేదు. నిపుణుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో 2012లో జస్టిస్ ఎపి షా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నివేదిక ఇచ్చినా.. ప్రభుత్వాలు అలవికాని తాత్సారం చేశాయి.
జీవించే హక్కులో అంతర్భాగం : సుప్రీం తగిన చట్టాలు లేకుండా ఆధార్ కోసం వ్యక్తిగత వివరాలు సేకరించడంపై జస్టిస్ పుట్టస్వామి 2017లో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం 'వ్యక్తిగత గోప్యత హక్కు పౌరుల జీవించే హక్కులో అంతర్భాగం, అందుకనుగుణంగా చట్టం ఉండి తీరాలి' అని తీర్పునిచ్చింది. ఈ తీర్పు ద్వారా వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుగా తొలిసారి ప్రకటించింది.
ఆంధ్రప్రదేశ్‌లో..: 150 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు కంపెనీతో ఒప్పందం చేసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. డేటా రక్షణ చట్టం లేకుండా ఈ ఒప్పందం చేసుకోవడం ప్రాథమిక హక్కులకు భంగకరం. సర్టిఫికెట్ల కోసం అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లు దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ ఏమీ లేదు. రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం డేటా దుర్వినియోగం అయ్యే అవకాశముంది. మీ సేవ, సచివాలయ వ్యవస్థలను వినియోగించకుండా, సచివాలయ సిబ్బందిని కుదించేందుకు ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి.
వ్యక్తిగతంగా ఏం చేయాలి?: అనుమానాస్పద యాప్స్, సాఫ్ట్‌వేర్లు డౌన్‌లోడ్ చేయకూడదు. బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించాలి. క్యాపిటల్, స్మాల్ లెటర్లు, స్పెషల్ క్యారెక్టర్లు,అంకెలు అన్నీ ఉండేలా చూసుకోవాలి. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు ప్రముఖ సైట్లలోనే కొనుగోలు చేయడం ఉత్తమం. కొనుగోలు చేసేటప్పుడు క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు వినియోగిస్తాం. కాబట్టి జాగ్రత్తలు అవసరం. %–% యాంటీ వైరస్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్ అదనపు భద్రత కల్పిస్తుంది కాబట్టి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలి. దీనిపై అవగాహన పెంచుకోవాలి.– ఒకరి వ్యక్తిగత డివైస్‌లోకి అనుమతి లేకుండా వేరేవారు ప్రవేశించకుండా చూసేదే ఫైర్ వాల్. ఇది సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తుంది. అందువల్ల ఫైర్ వాల్ ముఖ్యం.
కమిటీలు.. ముసాయిదా బిల్లులు..: సుప్రీం తీర్పు అనంతరం జస్టిస్ వీఎన్ శ్రీకృష్ణ నాయకత్వంలో కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ అన్ని వర్గాల ప్రజలతో, నిపుణులతో మాట్లాడి ముసాయిదా బిల్లును సమర్పించింది. మార్పులు చేర్పులతో 2019లో ఆ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటైంది. మరో రెండేళ్లకు జెపిసి నివేదిక సమర్పించగా, 2021లో కొత్త బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. దానిపైనా అనేక అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 2022 ఆగస్టులో ఆ బిల్లును ఉపసంహరించుకున్నారు. తరువాత మరో ముసాయిదా బిల్లును 2022 నవంబర్‌లో ప్రజల పరిశీలనకు విడుదల చేశారు. ఆ బిల్లుపై వ్యక్తమైన అభిప్రాయాలేమిటో, ప్రభుత్వం వేటిని పరిగణనలోకి తీసుకుంటుంది లాంటి వివరాలేవీ కేంద్ర ప్రభుత్వం వెల్లడించలేదు. 2023 ఆగస్టులో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) చట్టాన్ని కేంద్రం ఆమోదింపజేసుకుంది. దాని అమలుకు సంబంధించిన నిబంధనల రూపకల్పనకు ఇంతకాలం పట్టింది. ఈ నెల 3న డిపిడిపి చట్టం ముసాయిదాను సరికొత్తగా విడుదల చేసింది. ఇందులోని నిబంధనలపై అభ్యంతరాలను, సూచనలను వచ్చే నెల 18లోగా తెలియజేయాలని కోరింది.
ఇందులో ఏమున్నాయి?: ముసాయిదాలో ఉన్న కొన్ని అంశాలను స్వాగతిస్తుండగా.. మరికొన్ని అంశాలపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. 2023 చట్టంలోని సెక్షన్ 36 ప్రకారం ప్రభుత్వం వ్యక్తిగత సమాచారాన్ని కోరవచ్చు. ఇప్పుడు తాజాగా రూల్ 22కు మరింత పదునుపెట్టింది. దీని ప్రకారం వ్యక్తుల అనుమతి పొందకుండానే కంపెనీల నుంచి ఆ వ్యక్తికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని కోరే హక్కు కేంద్ర ప్రభుత్వానికి దాఖలు పడుతుంది. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రతా ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వ్యక్తిగత సమాచారం సేకరించవచ్చు. ప్రభుత్వం ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించ వచ్చు. అందుకోసం ప్రభుత్వం నియమించిన అధికారులు ఎలాంటి అభ్యర్థనలు, లిఖితపూర్వక విజ్ఞాపనలు ఇవ్వాల్సిన అవసరం లేదు.
రూల్ 22 ప్రకారం ఏదైనా సమాచారం దేశ భద్రత, సార్వభౌమత్వా నికి భంగకరమని ప్రభుత్వం భావిస్తే దానిని ప్రభుత్వం బయటపెట్టా ల్సిన అవసరం లేదు. దీనిని ప్రభుత్వాలు కక్షసాధింపునకు, ప్రత్యర్థులపై అక్రమ కేసుల బనాయింపునకు ఉపయోగించవచ్చుననే ఆందోళన వ్యక్తమవుతోంది. భీమా కొరెగావ్ కేసుల విషయంలో ఇలాంటి పరిస్థితే ఏర్పడిందనే విమర్శలు వెల్లువెత్తాయి.
ఏదైనా సమాచారాన్ని కోరాల్సిన అవసరం ప్రభుత్వానికి వుందా? లేదా? అలా కోరడం చట్టబద్ధమేనా? అని పరిశీలించే యంత్రాంగం ఏదీ ఉండదు. ప్రభుత్వం ఏదైనా సమాచారం కోరినప్పుడు దానిని సవాలు చేసేందుకు వ్యవస్థ అంటూ ఏదీ ఉండదు. ఈ నిబంధనల వల్ల ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. అవసరానికి మించిన సమాచారం సేకరించవచ్చు.
ఏవైనా సంస్థల అజాగ్రత్త వల్ల వినియోగదారుల డేటా లీకైతే.. డేటా సేకరిస్తున్న విధానాలను సవాలు చేయడానికి, వివరణ కోరడానికి అవకాశం ఉంది. నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు ప్రభుత్వం డేటా పరిరక్షణ బోర్డు (డిపిబి) ఏర్పాటు చేస్తుంది. ప్రతి సంస్థ తమ ఖాతాదార్ల గోప్యత దెబ్బతినకుండా చూసేందుకు, వినియోగదారుల నుంచి అవసరమైన అనుమతులు పొందేందుకు డేటా పరిరక్షణ ప్రత్యేక అధికారిని నియమించాలి. నిఘా పెట్టాలి. డేటా లీక్‌ను అరికట్టడంలో విఫలమైతే ఆ సంస్థకు రూ.250 కోట్ల వరకూ జరిమానా విధిస్తారు. 18 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరవడానికి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి. డేటా రక్షణ చర్యలకు కట్టుబడి ఉన్నంత వరకూ విద్యాసంస్థలు, క్లినికల్, మానసిక ఆరోగ్య సంస్థలు, అనుబంధ ఆరోగ్య సంరక్షణ సంస్థలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తల్లిదండ్రుల సమ్మతిని ధ్రువీకరించాల్సిన అవసరం లేదు.

# విశాఖలో ఐటీ టవర్

**విశాఖపట్టణం, ఫిబ్రవరి3( వెలుతురు):**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖ ను ఐటీకి కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ నగరం నుంచి ఐటీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని భావిస్తున్నారు. అద్భుతమైన ప్రకృతి సౌందర్యాలతో పాటు భారీగా ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతాన్ని ఏపీ ఐటీ కారిడార్ గా మార్చాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే.. విశాఖలో వాతావరణం కూడా బాగుండడం కలిసొచ్చే అంశం. కాగా.. అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు అనువైనం ప్రదేశంగా విశాఖను చూపిస్తోంది కూటమి ప్రభుత్వం. అందుకు తగ్గట్టుగానే ఐటీ కోసం సరికొత్తగా ఐకానిక్ భవనాన్ని సిద్ధం చేస్తోంది.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ లో ఐటీ సంస్థల కోసం హైటెక్ హంగులతో సైబర్ టవర్స్ ను నిర్మించించారు. హైదరాబాద్ చరిత్రలో సైబర్ టవర్స్ ఓ ప్రత్యేక అధ్యయంగా నిలిచిపోతుంది. నగరానికి వచ్చే ఐటీ సంస్థలకు, పూర్తి ఐటీ పరిశ్రమకు గుర్తుగా ఆ భవనం నిలిచిపోయిందంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు సరిగా అలాంటి ఐకానిక్ బిల్డింగ్ నే ఏపీలోని విశాఖలో నిర్మిస్తున్నారు.దావోస్ పర్యటనలో డేటా సెంటర్, గ్లోబల్ బిజినెస్ సెంటర్, ఏఐ అభివృద్ధి కేంద్రం, గ్లోబల్ క్యాపబుల్ సెంటర్ వంటివి ఏర్పాటు చేయాలంటూ ఆయా సంస్థలతో చర్చలు జరిపారు. ఆ సంస్థలు రాష్ట్రంలో ఉన్న వసతులు, విస్తరణ అవకాశాల్ని పరిశీలించడంతో పాటు.. ప్రభుత్వం అందించే సదుపాయాలను పరిగణలోకి తీసుకొని పెట్టుబడులు పెడతాయి. అందుకే.. అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించేందుకు.. వారికి కావాల్సిన వసతుల్ని సమకూర్చేందుకు.. విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ ఓ ఐకానిక్ భవనాన్ని నిర్మిస్తోంది.

ఇప్పటికే ఈ భవనం పనులు దాదాపు పూర్తిగాక..



ఫిబ్రవరి మొదటి వారంలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్.. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని పలు కంపెనీలను కోరారు. డేటా సెంటర్, గ్లోబల్ బిజినెస్ సెంటర్, ఏఐ డెవలప్‌మెంట్ సెంటర్, చిప్ తయారీ కేంద్రం, గ్లోబల్ కేపబులిటీ సెంటర్ వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత సంస్థలతో చర్చలు జరిపారు.

ఈ నేపథ్యంలోనే ఆయా సంస్థలు ఏపీకి వస్తే.. ఆ సంస్థలు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మౌలిక వసతులను సిద్ధం చేయాల్సి ఉండటంతో అందుకు ఏపీ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. విశాఖ నగరం మధ్యలో సిరిపురం వద్ద షిప్ ఆకారంలో 11 ఫ్లోర్లలో ఈ బిల్డింగ్‌ను నిర్మించారు. మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సదుపాయం ఈ బిల్డింగ్‌లో ఉంది. 6 ఫ్లోర్లలోని 1.65 లక్షల స్క్వేర్ ఫీట్లను ఆఫీస్ స్పేస్‌కు ఉపయోగించనున్నారు. మరో 5 ఫ్లోర్లలోని 1.90 లక్షల స్క్వేర్ ఫీట్ల స్థలాన్ని పార్కింగ్‌కు వాడుకోనున్నారు. అత్యాధునిక సౌకర్యాలు, పార్కింగ్ వసతులతో అందుబాటులోకి తెచ్చిన ఈ భవనాన్ని గాలి, వెలుతురు వచ్చేలా అద్భుతంగా కనిపించేందుకు అద్దాలతో నిర్మించారు. 1.72 ఎకరాల్లో నిర్మించిన ఈ బిల్డింగ్‌కు రూ.87.50 కోట్లు ఖర్చు చేశారు. 5 అంతస్తుల పార్కింగ్‌లో 430 కార్లు, 400 బైక్‌లు పార్క్ చేసే సౌకర్యం ఉంది.ఇక ఈ బిల్డింగ్ అధికారంలోకి వస్తే గ్లోబల్ కేపబులిటీ సెంటర్, డేటా ఇంక్యుబేషన్ సెంటర్లకు వీలుగా విశాలమైన ప్రాంగణాలు ఉన్నాయి. ఈ బిల్డింగ్ మొత్తాన్నీ జీసీసీలకు, మల్టీ నేషనల్ సంస్థలకు కేటాయించాలనే ఆలోచనలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. వెంటనే కార్యకలాపాలు ప్రారంభించి.. యువతకు ఉపాధి కల్పించే పేరు ఉన్న సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం ఎదురుచూస్తోంది. విశాఖ నగరం మధ్యలో ఈ బిల్డింగ్ ఉండటంతో ప్రముఖ సంస్థలు వస్తే ఒక బ్రాండింగ్ ఏర్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. సీఎం చంద్రబాబు దావోస్‌లో పర్యటన ముగియడంతో.. దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

సువిశాలమైన ఆఫీస్ స్పేస్ తో పాటు ఏకంగా ఐదు అంతస్తుల్లో కార్ల పార్కింగ్ సౌకర్యంతో ఈ భవనం సిద్ధమవుతోంది. నగరం నడిబొడ్డున నిర్మిస్తున్న ఈ ఐకానిక్ బిల్లింగ్ ను పదకొండు అంతస్తులుగా డిజైన్ చేయగా.. అందులో మొదటి 5 అంతస్తుల్లోని 1.90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కేవలం పార్కింగ్ కోసమే కేటాయించారు. మిగతా ఆరు అంతస్తుల్లోని 1.65 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని ఆఫీస్ స్పేస్ గా అందుబాటులోకి తీసుకురానున్నారు.

అత్యాధునిక సౌకర్యాలు, పార్కింగ్ వసతులతో తీర్చిదిద్దిన ఈ భవనంలో.. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా డిజైన్ చేశారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికే ముందుకొచ్చే టెక్ సంస్థలకు ఈ భవనంలోనే ఆఫీస్ స్పేస్ కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సువిశాల ఆఫీస్ స్పేస్ అందుబాటులో ఉండటంతో జిసిసిలకు, బహుళ జాతి సంస్థకు అనువుగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే.. నగరానికి నడిబొడ్డున ఉన్న భవనంలో టెక్ సంస్థల కార్యకలాపాలు మొదలయితే.. విశాఖకు సరికొత్త గుర్తింపు వస్తుందని ప్రభుత్వం భావిస్తుంది.

# ఎపికి నిధులిచ్చి ఆదుకోవాలి

- గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాళా
- రంగాల వారీగా పవ్ పాయింట్ ప్రజెంటేషన్
- ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో చంద్రబాబు భేటీ




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3( వెలుతురు):**
ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలని అరవింద్ పనగడియాను చంద్రబాబు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియాతో భేటీ అయ్యారు. ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తొలుత 45 నిమిషాల అనుకున్న భేటీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన చర్యలపై రెండు గంటల పాటు చర్చ జరిగింది. ఏపీ ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలన, పలు రంగాల వారీగా జరిగిన నష్టంపై 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఏపీ తక్కువ జీడీపీ ఉండటం, దానికి గల కారణాలపై కూడా ప్రజంటేషన్‌లో వివరించారు. ఇటీవల నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక ఆరోగ్య నివేదికలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి గురించి చెప్పిందని, రాష్ట్రం అప్పు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నివేదించిందని చంద్రబాబు గుర్తుచేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలను పనగడియా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో రంగాల వారీగా జరిగిన నష్టంపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయన వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి తక్కువ జీడీపీ ఉంది. ఐదేళ్ల దుష్పరిపాలన తో రాష్ట్రం చాలా నష్టపోయింది. ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని.. అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది. గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. 2014-19 మధ్య అభివృద్ధికి, ఆ తర్వాత ఐదేళ్లలో చోటు చేసుకున్న దుష్పరిపాలనతో పొంతన లేకుండా పోయిందని, రాష్ట్రం చాలా నష్ట పోయిందని ప్రజంటేషన్‌లో చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రత్యేకంగా ప్రజంటేషన్‌లో సీఎం చంద్రబాబు వివరించారు. దీని కారణంగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చూపుతున్న ప్రభావం గురించి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారని, దానికి తోడు మరో రూ. లక్షన్నర కోట్లకు పైగా... పెండింగ్ బిల్లులు పెట్టిపోయారని చంద్రబాబు తెలిపారు. ఈ పరిణామాల నుంచి రాష్ట్రాన్ని ఆర్థికంగా గ్టటెక్కించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రజంటేషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. పోర్టులు, లాజిస్టిక్ పార్కులు, పరిశ్రమలు వచ్చేందుకు అనువైన వాతావరణాన్ని ఎలా తయారు చేస్తోంది. పోర్టు ఆధారిత అభివృద్ధికి ఉన్న మార్గాలపై కూడా వివరించి అందుకు సహకరించాలని కోరారు. పోర్టు ఆధారిత, పరిశ్రమల ఆధారిత అభివృద్ధి ఎలా చేయాలన్న దానిపై ఇరువురు నేతలు కీలకంగా చర్చించారు. డీప్ టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ, ఏఐకు సంబంధించిన విషయాలను ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై ప్రజంటేషన్‌లో సవివరంగా సీఎం చంద్రబాబు చెప్పారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూనే... అన్ని అంశాల్లో ఆర్థిక సంఘం కూడా తగిన సహకారం ఇవ్వాలని కోరారు. ప్రజంటేషన్ అనంతరం చాలా అంశాలపై చంద్రబాబు, అరవింద్ పనగడియా చర్చించారు. దేశంలో ఆర్థిక వ్యవస్థలను బలోపేతం దిశగా తీసుకువెళ్లడంలో చంద్రబాబు తీసుకున్న చర్యల గురించి అరవింద్ పనగడియా ప్రస్తావించారు.ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏడు రాష్ట్రాలు పోర్టుల ద్వారానే ఎక్కువ ఆదాయం సాధిస్తున్నారని, తెలంగాణ మాత్రమే అందుకు భిన్నంగా ఉందని ఇరువురి మధ్య చర్చించారు.

తెలంగాణ కూడా ఎక్కువగా హైదరాబాద్ ఆధారంగానే అభివృద్ధి పథంలో ఉందని, గతంలో చేపట్టిన చర్యలు హైదరాబాద్‌ను ప్రపంచానికి అనుసంధానం చేశాయని పనగడియా పేర్కొన్నారు. బిల్ గేట్స్ హైదరాబాద్ రావడం, దాని కొనసాగింపుగా.. చాలా ప్రపంచ సంస్థలు ఎలా హైదరాబాద్‌కు అనుసంధానం అయ్యాయన్న విషయాను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్థిక వ్యవహారాల్లో గుజరాత్, మహారాష్ట్ర మోడల్స్‌తో పాటు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రయోగంలో హైదరాబాద్ మోడల్ ఎలా విజయవంతం అయిందో ఇరువురి మధ్య చర్చ జరిగింది. వీటితో పాటు 2014-19 మధ్య స్వచ్ఛ భారత్, డిజిటల్ కరెన్సీ వంటి విషయాల్లో చంద్రబాబు ఇచ్చిన నివేదికలు, ప్రస్తుతం వాటి ఫలితాలను చర్చ సందర్భంగా అరవింద్ పనగడియా ప్రస్తావించారు.

# బడ్జెట్‌లో ఎపి పేరు లేకుంటే నిధులు రానట్లు కాదు

- అనేక పథకాలకు నేరుగా నిధులు విడుదలవుతున్నాయి
- మీడియా సమావేశంలో చంద్రబాబు వవరణ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3( వెలుతురు):**
కేంద్ర బడ్జెట్‌లో ఏపీ పేరు ప్రస్తావించలేదన్న విమర్శలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. పేరు ప్రస్తావించనంత మాత్రాన రాష్ట్రానికి నిధులు రానట్లు కాదన్నారు. కొన్ని పథకాలకు ఎప్పటిలాగే నిధులు కేటాయించారని చెప్పారు. 'కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పథకాల నిధులను గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశం ఏపీకే ఉందని అన్నారు. ఈ మేరకు ఇదివరకే మేం ఆయా రంగాల్లో పాలసీలు తీసుకొచ్చాం. విభజన కన్నా వైకాపా పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. ఈ రెండు అంశాలను ఆర్థిక సంఘానికి వివరించి నిధులు కోరతాం' అని చంద్రబాబు తెలిపారు. సోమవారం ఆయ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించానని చెప్పారు. గతంలో ఐటీపై, ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐ సాంకేతికతలో భారత్ ముందుందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో మన దేశం పేరు మార్మోగుతోందన్నారు. '2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బ్జడెట్ కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయి. విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రథమంగా ఏపీలోనే జరిగాయి. ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ముందుకొస్తున్నారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. నూతన ఆవిష్కరణలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోంది. వృద్ధిరేటు పెంచేలా ఈ బ్జడెట్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యవేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారు. సమ్మిళిత వృద్ధితోనే అభివృద్ధి సాధ్యం. ఎవరికి ఓట్లు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించాలి. దిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. అభివృద్ధికి దిల్లీ ఆమడ దూరంలో ఆగిపోయింది. సమస్యల వలయంలో చిక్కుకుంది. అభివృద్ధి కావాలంటే భాజపాకు ఓట్లు వేయాలి. దిల్లీలో భాజపా గెలుపు.. దేశ ప్రగతికి మలుపు.సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి. విభజనతోనే కాదు.. గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఏపీ పూర్తిగా దెబ్బతింది. విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రానికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరుతున్నా. మన పరిపాలన బాగుంటే కేంద్రం చేయూత ఇస్తుంది. అప్పుడు ఏపీ అభివృద్ధి పరుగులు తీస్తుంది. అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని ఇప్పుడిప్పుడే చక్కదిద్దుతున్నాం. ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లాలో ఆ నేతల చూపు బీజేపీ వైపు

- బిఆర్ ఎస్ అది నాయకత్వంపై సన్నగిల్లుతున్న ఆశలు
- త్వరలో ఉమ్మడి కార్యచరణ అంటూ జోరుగా ప్రచారం...
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎవరున్నా వారికి లాభామే...

**పెద్దపల్లి ఫిబ్రవరి1( వెలుతురు):**
ఓడలు బళ్ళు... బళ్ళు ఓడలవుతాయానే నానుడి వట్టిగా పుట్టలేదనిపిస్తున్నది బిఆరెఎస్ నాయకులను చూస్తుంటే... ఉద్యమం కోసం పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి కాస్త తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక, పార్టీగా మారింది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజల మధ్యలో పదేళ్లు పాలన చేసింది. అయితే ఉద్యమ సమయంలో దేనికోసం పోరాటం చేశారో నాయకులు పదవులు వచ్చిన తర్వాత పూర్తిగా మరిచిపోయారు. దీంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రదర్శించిన విజ్ఞతకు రాజకీయ మేధావులు విస్తు పోయారు. ప్రజలు తలుచుకుంటే దేనికైనా సిద్ధమే అనే సంకేతాన్ని ప్రస్తుత ప్రభుత్వానికి తెలియ జెప్పారు. ఇక అసలు విషయం లోకి వస్తే మళ్ళీ వచ్చే ఎన్నికల నాటికి రాజు ఎవరో బంటు ఎవరో తెలియని పరిస్థితి బీ ఆర్ ఎస్ పార్టీలో నెలకొంది. మొదట్లో పార్టీ నుండి పలువురు గెలిచిన ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వెళ్లినా, ఓడిపోయిన ఎమ్మెల్యేల పరిస్థితి ఎటూ పాలు పోవడం లేదు. ప్రస్తుతం కాంగ్రెస్ కు గట్టి పోటీగా ఉన్న బీజేపీ పార్టీ తమకు ప్రత్యామ్నాయంగా చేసుకోవాలనే ఆలోచనలో మాజీలు ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతున్నది. అయితే ఇప్పటికే బిజిపిలో అంతర్గత పోరు కాస్త బయటకు పొక్కడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నట్లు సమాచారం. ఎలాగు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండగా బిఆరెఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఆ పార్టీలోని కీలక నేతలతో మంతనాలు కొనసాగుతున్నా యానే సంకేతాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అయితే మున్ముందు ఏమైనా పదవులు దక్కే అవకాశాలు ఉంటాయని, ఆ తర్వాత పట్టించుకునే నాథుడు ఉండరని వారి కింది స్థాయి నాయకులు కూడా సూచిస్తుండటం గమనార్హం. ఇప్పటికి బిఆరెఎస్ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సమాలోచనలు సాగుతున్నాయని జాతీయ మీడియాలో కథనాలు వస్తూనే వున్నాయి. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంలో బిఆరెఎస్ నేతలకు చుక్కెదురయ్యిందనే చెప్పాలి. దింతో మిగతా వారికి కూడా బలం చేకూరినట్లయ్యింది. గెలిచిన ఎమ్మెల్యేలకు నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే సీఎంను కలవక తప్పని పరిస్థితి. పట్టుమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపంలా మారింది వీరి పరిస్థితి. ఇక తప్పని పరిస్థితుల్లో పార్టీ మారడమే శరణ్యం అనుకుంటున్నారు మరి కొంతమంది ఎమ్మెల్యేలు. ఇప్పటికే బిఆరెఎస్ అధినేతలపై పలు అవినీతి ఆరోపణలతో విచారణలు సాగుతున్నాయి. దీంతో పాలు పోని కింది స్థాయి నాయకులు, మాజీలు తమ తట్టాబుట్టా సదురుకునే ప్రయత్నంలో నిమగ్నమాయ్యారనే ప్రచారం జోరందుకున్నది... వీరి ప్రయత్నాలు ఏమేరకు సఫలం అవుతాయో వేచి చూడాలి.




# రాజస్థాన్‌లో మతమార్పిడి నిరోధక చట్టం

- నేడు అసెంబ్లీ ముందుకు రానున్న బిల్లు
- కఠిన చర్యలకు ఉపక్రమించిన బిజెపి ప్రభుత్వం



**జయపుర,ఫిబ్రవరి 3( వెలుతురు):**
బలవంతపు మత మార్పిడులను నిరోధించేందుకు రాజస్థాన్‌లోని భజన్ లాల్ శర్మ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. అందుకోసం బడ్జెట్ సమావేశాల వేదికగా రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024 (రాజస్థాన్ ప్రోహిబిషన్ ఆఫ్ అన్ లాఫుల్ కన్వర్షన్ ఆఫ్ రిలిజియన్ బిల్లు 2025)ను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. ఈ బిల్లుపై అసెంబ్లీలో చర్చించి ఆమోద ముద్ర వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే గతేడాది అంటే 2024, నవంబర్‌లో ఈ బిల్లు ముసాయిదాను భజన్ లాల్ శర్మ నేతృత్వంలోని కేబినెట్ ఆమోదించింది. మత మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకోన్న వారు.. దాదాపు రెండు నెలల ముందు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ క్రమంలో తాము మత మార్పిడి చేసుకోవాలని తమ సొంతంగా నిర్ణయం తీసుకున్నామని జిల్లా ఉన్నతాధికారి ముందు ఒప్పుకోవాల్సి ఉంది. ఇందులో ఎవరి బలవంతం కానీ.. ఎవరి ప్రోద్బలం కానీ లేదని తెలిపాలి. అనంతరం మత మార్పిడికి అనుమతి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులు చోటు చేసుకొంటున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వాటిని నిరోధించేందుకు రాజస్థాన్‌లోని బీజేపీ ప్రభుత్వం ఈ తరహా చర్యలకు చేపట్టనుంది. ఓ వేళ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వారితోపాటు మహిళలు, మైనర్లను బలవంతంగా మత మార్పిడులకు పాల్పడితే.. రెండు నుంచి 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ. 25 వేల వరకు జరిమానా సైతం విధించే విధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు ఆమోదం పొందితే.. బలవంతపు మతమార్పిడులకు అడ్డుపడే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చ అయితే రాష్ట్రంలో జోరందుకుంది. ఇక ఈ మత మార్పిడి నిరోధక బిల్లుపై రాజస్థాన మంత్రి కె.కె.బిష్ణోయ్ మాట్లాడుతూ.. లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా ఈ బిల్లును ప్రవేశపెడుతున్నా మన్నారు. తద్వారా అమాయక బాలికలను ప్రలోభపెట్టడాన్ని ఆపవచ్చని ఆయన పేర్కొన్నారు. గతేడాది రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ.. తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక ప్రకటన చేశారు. రాజస్థాన్ ప్రభుత్వం అక్రమ మతమార్పిడికి అడ్డుకట్ట వేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సీఎంవోలో జరిగిన కేబినెట్ భేటీలో ప్రేరేపరించడం లేదా మోసం చేసి మత మార్పిడులు జరిగే ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు అసెంబ్లీలో రాజస్థాన్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ బిల్లు 2024ను ప్రవేశ పెట్టాలని నిర్ణయించామన్నారు. ఒక వ్యక్తి చట్టవిరుద్ధ మత మార్పిడి కోసం వివాహం చేసుకోంటే.. అది చెల్లదని ప్రకటించే హక్కు కుటుంబ కోర్టుకు ఉంటుందని సీఎం వివరించారు.

# అయోధ్యలో వసంతపంచమి రద్దీ

- భారీగా తరలివచ్చిన భక్తులు

**అయోధ్య,ఫిబ్రవరి 3( వెలుతురు):**
అయోధ్యకు భక్తులు పోటెత్తారు. వసంత పంచమిని పురస్కరించుకొని రామ మందిర సందర్శన కోసం భక్తులు తరలివచ్చారు. భక్తుల రాకతో అయోధ్యా నగరి రద్దీగా మారింది. అయోధ్య రాముడి దర్శనానికి గంటల సమయం పడుతున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులు రామ్ లల్లాతోపాటు హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శిస్తున్నారు. మరోవైపు వసంత పంచమి సందర్భంగా బాల రాముడు పసుపు దుస్తుల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇదిలా ఉండగా.. వసంత పంచమి నాడు అవధ్‌లో హోలీ వేడుకలు ప్రారంభమయ్యాయి. సాధువులు, భక్తులు ఉత్సాహంగా హోలీ ఆడారు. యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు సైతం భక్తులు పోటెత్తుతున్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని త్రివేణీ సంగమం (ఀసతిలఀనితి ఀాజీనిణజీప)లో అమృత స్నానాలకు భక్తులు పోటెత్తారు. చివరి అమృత్ స్నానాన్ని ఆచరించేందుకు నాగా సాధువులు, స్వామీజీలు, అఖాడాలు భారీగా తరలివచ్చారు. సోమవారం తెల్లవారుజాము నుంచే చలినిసైతం లెక్కచేయకుండా పుణ్యస్నానాలు చేస్తున్నారు. కుంభమేళాకు వచ్చిన భక్తులు అటు నుంచి అయోధ్యకు వెళ్తుండటంతో అక్కడ భక్తుల రద్దీ నెలకొన్నట్లు రామజన్మభూమి ఆలయ ట్రస్ట్ తెలిపింది.

# లావణ్య, రాజ్ తరుణ్‌ల వివాదం

- కేసులో నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయి అరెస్ట్



**హైదరాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):**
లావణ్య రాజ్ తరుణ్ ల వివాదం ఆ మధ్య టాలీవుడ్ లో తీవ్ర దుమారం రేపిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. రాజ్ తరుణ్ తనతో విడిపోవడానికి కారణం మస్తాన్ సాయి అని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో లావణ్య పేర్కొంది. పలువురు అమ్మాయిలతో ప్రైవేట్ గా ఉన్న సమయంలో వీడియోలు రికార్డ్ చేసినట్లు మస్తాన్ సాయిపై ఆరోపణలు ఉన్నాయి.ప్రైవేట్ గా గడిపిన వీడియోలతో మస్తాన్ సాయి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నట్లు గుర్తించారు పోలీసులు. తనకు చెందిన కొన్ని వీడియోలను మస్తాన్ సాయి రికార్డ్ చేశాడని పేర్కొన్న లావణ్య.. వీడియోలను పోలీసులకు అందజేసింది. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్ లో 200 వీడియోలకు పైగా ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. గతంలో వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయ్యాడు మస్తాన్ సాయి. అంతే కాకుండా గతంలో ఏపీలో కూడా డ్రగ్స్ కేసులో మస్తాన్ సాయిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మొత్తానికి మస్తాన్ సాయి అరెస్టుతో మళ్ళీ తెరపైకి వచ్చిన లావణ్య రాజ్ తరుణ కేసులో ఇంకెలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

cinema



# నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె - నిధి అగర్వాల్

అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

## గోవా ఆత్మహత్య చేసుకున్న కబాలి నిర్మాత కేపీ చౌదరి



ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్ చేశాడు. అక్కడ కూడా లాస్ రావడంతో తనకు ఉన్న పరిచయాలతో సెలబ్రెటీలకు డ్రగ్స్ విక్రయాలు చేయడం మొదలుపెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌లోని వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ కేపీ చౌదరి నిందితుడిగా ఉన్నారు.




# రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరిన "సంక్రాంతికి వస్తున్నాం"

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్)భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.

## గ్రామీ అవార్డులో సత్తాచాటిన భారత సంతతి మహిళ



సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అందించే 67వ 'గ్రామీ అవార్డుల' ప్రదానోత్సవం అమెరికాలోని లాస్‌ఏంజిల్స్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ సంగీత దర్శకులతో పాటు సింగర్స్ హాజరై సందడి చేశారు. ఇక ఈ అవార్డు వేడుకలలో భారత సంతతికి చెందిన ఇండో-అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ అవార్డు అందుకుంది. చంద్రిక రూపొందించిన 'త్రివేణి' అనే ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్‌కి గాను పాప్ సింగర్ షకీరా అవార్డును అందుకోగా.. ఉత్తమ డ్యాన్స్ పాప్ రికార్డింగ్ విభాగంలో చార్లీ XCX అవార్డును దక్కించుకుంది.




# ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.

# ఇప్పుడు పోస్టర్‌తో బయట, త్వరలో పోస్టర్‌లో లోపట..

## ఆసక్తికరంగా మోనాలిసా పోస్టు



మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది. 'ఈ రోజు పోస్టర్ బయట. రేపు పోస్టర్ లోపల. కాలచక్రం అంటే ఇదే. త్వరలోనే ముంబైలో కలుద్దాం. అల్లు అర్జున్ పుష్ప-2' అంటూ' ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.



## ఇన్స్టాలోకి ఎంట్రీ ఇచ్చిన బ్రహ్మానందం... క్షణాల్లోనే భారీగా ఫాలోయర్స్!

తెలుగు సినీ పరిశ్రమలోని దిగ్గజాల్లో బ్రహ్మానందం ఒకరు. నాలుగు దశాబ్దాలుగా తన నటనతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తూనే ఉన్నారు. ఇక సోషల్ మీడియాలో బ్రహ్మానందం లేని మీమ్ కంటెంట్ ను ఊహించుకోలేము. అలాంటి బ్రహ్మి సోషల్ మీడియాలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆయన ఇన్స్టాగ్రామ్ లో ఖాతా తెరిచారు. బ్రహ్మానందం ఇన్స్టాలోకి వచ్చిన క్షణాల్లోనే ఆయనను ఫాలో అయ్యేవారి సంఖ్య భారీగా పెరిగిపోయింది. లక్షన్నరకు పైగా ఆయనను ఫాలో అవుతున్నారు.

# చైనా డీప్‌సీక్ దూకుడుకు చెక్ పెట్టే యత్నం

- డీప్ రీసెర్చ్ పేరుతో కొత్త టూల్ ఆవిష్కరణ




**వాషింగ్టన్,ఫిబ్రవరి3(వెలుతురు):**
కృత్రిమ మేధ రంగంలో పెను సంచలనం సృష్టించిన చైనా 'డీప్‌సీక్'.. దిగ్గజ ఏఐ సంస్థలకు సవాళ్లు విసురుతోంది. ఈనేపథ్యంలోనే అమెరికా టెక్ సంస్థ 'ఓపెన్ ఏఐ' కీలక ప్రకటన చేసింది. 'డీప్ రీసెర్చ్ ' పేరుతో కొత్త టూల్‌ను ఆవిష్కరించింది. మనిషి చాలా గంటల్లో చేసే పనిని ఈ కొత్త టూల్ పది నిమిషాల్లోనే చేసి పెడుతుందని కంపెనీ వెల్లడించింది. 'ఓపెన్ ఏఐ తదుపరి ఏజెంట్ డీప్ రీసెర్చ్ స్వతంత్రంగా పని చేయగలదు. మీరు ప్రాంప్ట్ ఇస్తే.. చాట్‌జీపీటీనే వందలాది ఆన్‌లైన్ సోర్సులను విశ్లేషించి.. రీసెర్చ్ అనలిస్ట్ స్థాయిలో సమగ్ర నివేదిక రూపొందిస్తుంది' అని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. టోక్యోలో ఉన్నతస్థాయి సమావేశానికి ముందు కంపెనీ ఈ టూల్‌ను ఆవిష్కరించింది.ఓపెన్‌ఏఐ చీఫ్ శామ్ ఆల్ట్‌మన్ ప్రస్తుతం టోక్యోలో ఉన్నారు. జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, టెక్ ఇన్వెస్ట్‌మెంట్ దిగ్గజం సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ అధినేత మసయోషి సన్‌తో ఆయన చర్చలు జరపనున్నారు. ఓపెన్‌ఏఐ, సాఫ్ట్‌బ్యాంక్, ఒరాకిల్ కలిసి 'స్టార్‌గేట్' పేరుతో సంయుక్త ప్రాజెక్టును ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ కృత్రిమ మేధలో 500 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనుందని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఇదిలాఉండగా.. చైనా కు చెందిన 'డీప్‌సీక్ ' ఇటీవల అమెరికా టెక్ స్టాక్స్‌ను కుదిపేసిన సంగతి తెలిసిందే. హాంగ్జౌకు చెందిన ఈ ఏఐ రీసెర్చ్ సంస్థ.. కొన్ని రోజుల కిందట ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. ఓపెన్‌ఏఐ, క్లాడ్ సోనెట్ వంటి సంస్థలు ఇందుకోసం సబ్‌స్క్రిప్షన్ రూపంలో కొంత మొత్తాన్ని వసూలుచేస్తున్నాయి. ఈనేపథ్యంలో పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడంతో డీప్‌సీక్ పేరు నెట్టింట మార్మోగింది. అంతేకాదు.. టెస్ట్ ఏఐ మోడళ్ల తయారీ కోసం ఓపెన్‌ఏఐ, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు బిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చిస్తున్న వేళ.. డీప్‌సీక్ మాత్రం కేవలం 6 మిలియన్ డాలర్లతో లేటెస్ట్ ఏఐ మోడల్‌ను రూపొందించడం గమనార్హం.

## పదిన నామినేషన్ వేయనున్న పిడిఎఫ్ అభ్యర్థి


**గుంటూరు,ఫిబ్రవరి3(వెలుతురు):**



కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు ఈనెల 10వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఫిబ్రవరి 27న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావు పోటీ చేస్తున్నారు. గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సభ నిర్వహించి అక్కడి నుండి భారీ ప్రదర్శనగా జిల్లా కలెక్టరేట్ కు వెళ్లి అక్కడ నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు.

## విమానం రెక్కల్లో మంటలు..తప్పిన ముప్పు

**వాషింగ్టన్,ఫిబ్రవరి3(వెలుతురు):**
విమానం టేకాఫ్ అవుతుండగా అకస్మాత్తుగా దాని రెక్కల్లో మంటలు చెలరేగిన సంఘటనా జార్జిబుష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. హ్యూస్టన్ నుంచి న్యూయార్క్ వెళ్లే యునైటెడ్ ఎయిర్ లైన్స్ విమానం టేకాఫ్ అవుతుండగా ప్రమాదం జరిగింది.



వెంటనే సిబ్బంది అప్రమత్తమై విమానం అత్యవసర తలుపులు తెరవడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటకు వచ్చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు , ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని హ్యూస్టన్ ఫ÷ర్ డిపార్ట్ మెంట్ తెలిపింది.ప్రమా సమయంలో విమానంలో మొత్తం 104 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బంది ఉన్నట్లు సమాచారం. వెంటనే ఎయిర్ పోర్టులోని అగ్నిమాపక వాహనాలు మంటలను ఆర్పివేశాయి.

# జాతుల మధ్య ఘర్షణను రేపేలా సీఎం ఆడియో

- ఫోరెన్సిక్ విచారణకు ఆదేశించిన సుప్రీం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(వెలుతురు):**
జాతుల మధ్య వైరంతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ రగిలిపోతోంది. హింసను ప్రేరేపించడం వెనక ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ హస్తం ఉందంటూ ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆడియోలు కూడా లీక్ అయ్యాయి. ఈ ఆడియో క్లిప్‌కు సంబంధించి ప్రభుత్వ ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌కు సంబంధించి కొన్ని ఆడియోలు లీక్ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో హింసను ప్రేరేపించారని ఆరోపిస్తూ.. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది. ఆడియో క్లిప్‌లను దేశంలోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్ అయిన 'ట్రూత్ ల్యాబ్స్' పరిశీలించిందని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. అందులోని వాయిస్.. సీఎం గొంతుతో 93 శాతం మ్యాచ్ అయినట్లు తేల్చిందన్నారు. వాదనలు విన్న అనంతరం.. ఈ ఆడియోలకు సంబంధించి ఫోరెన్సిక్ రిపోర్ట్‌ను అందించాలంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రభుత్వ ఫోరెన్సిక్ లాబొరేటరీ సీఎఫ్‌ఎస్‌ఎల్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. కాగా.. జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరకాలంగా మణిపూర్ అట్టుడుకుతోంది. హింస కారణంగా ఇప్పటివరకు 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసను నిలువరించేందుకు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే హింసను ప్రేరేపించారంటూ సీఎం బీరేన్‌సింగ్‌పై ఆరోపణలు గుప్పుమన్నాయి.

# కుంభమేళాలలో జనజాతర

- వసంతపంచమితో పోటెత్తిన భక్తజనం
- మూడంచెల భద్రతతో సమీక్షించిన అధికారులు
- భక్తుల తాకిడిపై సీఎం యోగి వేకువజామునే సమీక్ష



**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి3(వెలుతురు):**
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తులు జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్ఠం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. జనవరి 29న మౌనీ అమావాస్యను పురస్కరించుకుని కుంభమేళాకు భక్తులు పోటెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.

# కుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చించాలి

- పార్లమెంటులో విపక్షాల ఆందోళన
- తిరస్కరించిన స్పీకర్, డిప్యూటి ఛైర్మన్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(వెలుతురు):**
కుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను పార్లమెంట్ చర్చించాలంటూ లో విపక్షాలు లేవనెత్తాయి. సోమవారం ఉభయ సభలు ప్రారంభం అయిన వెంటనే పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను లోక్‌సభ స్పీకర్ తీవ్రంగా ఖండించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ.. నినాదాలు ఆగలేదు. ఈ పరిస్థితుల మధ్యే లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. మహాకుంభ మేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమాధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడించేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ అజెండాపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నిబంధనలు 267 కింద ఇచ్చిన మొత్తం 9 నోటీసులను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. 2022 డిసెంబర్ 8, డిసెంబర్ 19న రూల్ నెంబర్ 267 కింద ఇచ్చిన వివరణను సభ్యులు గుర్తు చేసుకోవాలని రాజ్యసభ ఛైర్మన్ పేర్కొంటూ .. ఈనోటీసులు ఆ ఆదేశాలకు అనుగుణంగా లేనందున తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కుంభమేళా నిర్వహణలో లోపాలు, రాజ్యాంగాన్ని అగౌరవపరచడంపై నోటీసులు వచ్చాయని అన్నారు. కుంభమేళా ఘటనపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

# ట్రంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు

- భారత్ రూపాయి మరింతగా పతనం
- డాలర్‌తో పోలిస్తే 87.29కి చేరిక



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(వెలుతురు):**
రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలుదేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది. ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రైల్వే కేటాయింపుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

- తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
- కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
- త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు
- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ధి పొందనున్నారు' అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# అయోధ్య ప్రధాన పూజారికి అస్వస్థత

- లక్నో ఆస్పత్రికి తరలింపు

**అయోధ్య,ఫిబ్రవరి 3(వెలుతురు):**
అయోధ్య రామాలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ (85) ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో లక్నోలోని ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు. సత్యేంద్ర దాస్ మధుమేహం, బీపీతో బాధపడుతూ ఆదివారం ఆస్పత్రిలో చేరారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నాయి. తాము అందిస్తున్న వైద్యానికి ఆయన స్పందిస్తున్నారని వైద్యులు తెలిపారు. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ సత్యేంద్రదాస్ తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. 20 ఏళ్ల వయసులో నిర్వాణి అఖాడాలో చేరి ఆధ్యాత్మిక దీక్ష తీసుకున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయంలో ముఖ్య పాత్ర పోషించారు. ప్రస్తుతం రామాలయ ప్రధాన పూజారిగా కొనసాగుతున్నారు.

## సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావుకే పగ్గాలు

- నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక..
- 49 మందితో రాష్ట్ర కమిటీ, 15 మందితో కార్యదర్శివర్గం..

**నెల్లూరు,ఫిబ్రవరి3(వెలుతురు):**
భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్).. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వి. శ్రీనివాసరావు తిరిగి ఎన్నికయ్యారు .. నెల్లూరులో 27వ ఏపీ రాష్ట్ర మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా వి శ్రీనివాసరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. 49 మందితో కూడిన నూతన రాష్ట్ర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మరోవైపు.. 15 మందితో నూతన కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నారు.. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా వెంకటేశ్వరరావు, బాబురావు, ప్రభాకర్ రెడ్డి, రమాదేవి, తులసీదాస్, వెంకటేశ్వర్లు, లోకనాథం, సురేంద్ర, సుబ్బరావమ్మ, రాంభూపాల్, ఉమామహేశ్వరరావు, బలరాం, మూలం రమేష్, ఏవీ నాగేశ్వరరావులను ఎంపిక చేశారు.. వీరిలో ఏవీ నాగేశ్వరరావు (ఎన్టీఆర్ జిల్లా), బి. బలరాం (పశ్చిమ గోదావరి జిల్లా)ను కొత్తగా కార్యదర్శి వర్గంలోకి తీసుకున్నారు.. కార్యదర్శి, కార్యదర్శివర్గంతో కలిసి ఉన్న 50 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో ఏడుగురు ఆహ్వానితులు, ఐదుగురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు.. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించే పార్టీగా ఉన్న సీపీఎం.. తన ప్రజా సంఘాలతో మరింత ఉధృతంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధమవుతోంది..

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com